

- ఓట్ల కొనుగోళ్లు ప్రారంభం
- నగదు పంపకాల్లో పార్టీల నాయకులు
- ఎక్కడికక్కడ ప్రత్యేక బృందాలతో పంపిణీ
- ప్రాంతాలను బట్టి రూ.1,500 నుంచి రూ.3 వేలు

ఓటుకు.. నోటు

ఓటు.. నోటు.. వల.. ఇదీ ఎన్నికల పంథాగా మారింది. ప్రచారాల్లో నిమగ్నమైన నేతలు పోలింగ్ సమీపిస్తోన్న దశలో నోట్ల పంపకానికి సిద్ధమయ్యా రు. ప్రచారాలతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇప్పటి వరకు ప్రయత్నిం చిన ప్రధాన రాజకీయ పార్టీలు నగదు పంపకానికి తెరలేపాయి. ప్రచారానికి తెర పడక ముందే ప్రలోభాల పర్వానికి రాజకీయ పార్టీలు తెర లేపాయి. ప్రతీ ఓటరు కు డబ్బు చేరేలా పకడ్బందీగా ప్రణాళిక రూపొందిం చుకుని అమలు చేస్తున్నారు. వీడియో, స్టాటిక్ సర్వైలెన్స్ టీంలు గస్తీ తిరుగుతు న్నా వాటి కళ్లు గప్పి నగదు పంపిణీ చేస్తున్నారు. నియోజకవర్గాన్ని బట్టి రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకు ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్నారు. ఇందు కోసం అభ్యర్థులు ప్రత్యేక బృందాలను నియమించుకుని పర్యవేక్షిస్తున్నారు. పలు నియోజకవర్గాల్లో గురువారం నుంచే నగదు పంపిణీ చేపట్టగా శుక్రవారానికి తారస్థాయికి చేరింది. ఓట్ల కొనుగోలుకు సాంకేతికతను కూడా కొందరు అభ్యర్థులు వినియోగిస్తున్నారు.



నియోజక వర్గానికి రూ.40 కోట్లు

బాపట్ల జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి కనీసం రూ.40 కోట్లు పంచేలా ప్రణాళికలు రచించారు. ఈ మొత్తం రూ.60 కోట్ల వరకు వెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. బాపట్లలో అధికారపార్టీ అభ్యర్థి తరఫున ఓటుకు రూ.1,500 పంచుతున్నట్లు సమాచారం. అద్దంకి, పర్చూరు లాంటి నియోజకవర్గాల్లో ఈ మొత్తం రూ.2,000గా ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీ ఎంత డబ్బు పంచుతుందనే అంశంపై దృష్టి పెట్టి వారిచ్చిన దాని కంటే ఎక్కువ మొత్తం ప్రత్యర్థి ఇస్తున్నారని తెలిస్తే అప్పటికప్పుడే డబ్బు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకున్నారు. అద్దంకి, పర్చూరు, రేపల్లె లాంటి చోట్ల డబ్బు పంపిణీపై తాడేపల్లి పెద్దలు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది.

పల్నాడులో రూ.450 కోట్లు ఖర్చు?

పల్నాడు జిల్లాలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఓట్ల కొనుగోళ్లు ప్రారం భమయ్యాయి. గురువారం రాత్రి నుంచి ఈ ప్రక్రియ ఊపందుకుంది. ఓట్ల కొనుగోలుకు జిల్లాలో రూ.450 కోట్ల వరకు ఖర్చు అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పల్నాడు జిల్లాలోని ఓ నియోజకవర్గంలో అత్యధికంగా ఓటు రేటు రూ.3 వేలు పలికింది. రెండు నియోజకవర్గాల్లో ఇరు పార్టీలు ఓటుకు రూ.1,500గా రేటు నిర్ణయించి పంపిణీ చేస్తున్నారు. అయితే పట్టణంలో రూ.1500 చెల్లిస్తుండగా మరో నియోజకవర్గంలో పట్టణ ప్రాంతంలో రూ.2 వేలు చెల్లిస్తున్నట్లు ఆయా పార్టీల నేతలు తెలిపారు. మరో నియోజకవర్గంలో పట్టణ ఓటర్లకు ఇరుపార్టీలు రూ.2,500, గ్రామాల్లో రూ.2 వేలు అందజేస్తున్నట్లు సమాచారం. అరాచకాల అడ్డాగా ఉన్న నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి గ్రామాల్లో రూ.3 వేలుకు, పట్టణంలో ఇంకా ఎక్కువ రేటుకే ఓట్లు కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రత్యర్థి మాత్రం గ్రామం, పట్టణం అన్న తేడా లేకుండా రూ.2 వేలు చెల్లిస్తున్నట్లు సమాచారం. ఓ ప్రధాన నియోజకవర్గంలో ఇరు పార్టీలు రూ.2 వేలు చెల్లిస్తుం డగా, ఓ అభ్యర్థి ఓటు కార్డు స్కాన్‌తో నగదు అందిస్తున్నట్లు తెలిసింది. ఒకే సామా జికవర్గానికి చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్న ఓనియోజకవర్గంలో ఓటుకు రూ.3వేలు చెల్లిస్తున్నట్లు పార్టీవర్గాలు తెలిపాయి. మరో నియోజకవర్గంలో ఓటుకు ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు రెండేసి వేలు చెల్లిస్తున్నారు.

తక్కువగా గుంటూరు తూర్పులో రూ.వెయ్యి

పోలింగ్ తేదీ సమీపించడంతో గుంటూరు జిల్లాలోని ఓటర్లను ఆకట్టుకునేందుకు నగదు పంపిణీ గురువారం నుంచే ప్రారంభించారు. పొన్నూరు నియోజకవర్గంలో ఓటుకు రూ.2,500 చొప్పున పంచుతున్నారు. వైసీపీ నేతలు పట్టణంలో రూ.2,500, గ్రామాల్లో రూ.1,500ల నుంచి రూ.2వేల వరకు పంచుతున్నారు. ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల్లో రూ.1,500 చొప్పున ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్నారు. గుంటూరు తూర్పులో ఓటరుకు రూ.వెయ్యి చొప్పున ఇరుపార్టీల తరుపున పంపకాలు మొదలయ్యాయి. పశ్చిమ నియోజకవర్గంలో శుక్రవారం వైసీపీ రూ.2 వేలు పం పిణీ చేసినట్లు సమాచారం. తెనాలిలో రూ.1500 వరకు ఓటుకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

(గుంటూరు, నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)
గత ఎన్నికల్లో ప్రచారం ముగిశాక డబ్బు పంపిణీ చేపట్టేవారు. అయితే ఈ సారి దీనిని మార్చి వేశారు. ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగుస్తుంది. అప్పటికల్లా డబ్బు పంపిణీ పూర్తి చేసేలా ప్రధాన పార్టీల అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రచారం ముగిశాక తనిఖీలు జరగవచ్చన్న అంచనాతో ధనం పంపిణీలో నాయకులు జాగ్రత్త పడ్డారు. ఈ క్రమంలో గురువారం నుంచే డబ్బు పంపిణీని ప్రారంభించారు. పలు నియోజకవర్గాల్లో శుక్రవారం నగదు పంపిణీ విస్తృతంగా జరిగింది. ఎన్నికల యంత్రాంగం తనిఖీలు నిర్వహించే లోపే డబ్బు పంపి ణీ పూర్తి చేయాలనే ఆలోచనలో నేతలు ఉన్నారు. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కొక్క విధానంలో ఓటర్ల కొనుగోళ్లు జరుగుతున్నట్లు సమాచారం. నియోజక వర్గంలో 1.50 లక్షల నుంచి 2 లక్షల చొప్పున ఓటర్ల ను కొనుగోలు చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు డబ్బును సిద్ధం చేసుకుని పంపిణీ చేస్తున్నారు. ఒక పార్టీ సానుభూతి పరుల ఓట్లను మరో పార్టీ కొనుగోలు చేయడంలేదు. ఈ మేరకు ఓటర్ల జాబితా ల్లో సదరు పేర్లను గుర్తించి కొనుగోళ్లు చేపట్టారు. ఇందుకు సంబంధించి ఓటర్లకు స్లిప్పులు కూడా ప్రత్యేకంగా పంపిణీ చేశారు. శనివారం సాయంత్రం కల్లా ఓట్ల కొనుగోలును పూర్తి చేసుకునేలా ప్రణాళికను రూపొం దించుకున్నారు. డబ్బు పంపిణీ పూర్త చేసుకుంటేనే మరో వైపు పోలింగ్ వ్యూహాన్ని అభ్యర్థులు రూపొం దించుకుంటున్నారు. ఎంత డబ్బు పంపిణీ చేసినా పోలింగ్ రోజున పై చేయి సాధించకపోతే ప్రతికూల ఫలితాన్ని చూడాల్సి వస్తుందన్న అభిప్రాయంతో అభ్యర్థులు డబ్బు పంపిణీని వీలైనంత త్వరగా ముగించేందుకు సిద్ధమయ్యారు. గురువారం నుంచి డబ్బులు పంపిణీ ప్రారంభమైనా పోలీసుల నుంచి మొక్కుబడి తనిఖీలు తప్పితే పంపిణీని కట్టడి చేయాలనే చిత్తశుద్ధి లేకుండా పోయింది. దీనికితోడు కొంతమంది పోలీసులు, అధికారులు పాలకపార్టీకి అండగా ఉండటంతో పంపిణీలో వైసీపీ అభ్యర్థులు దూసుకుపోతున్నారని సమాచారం.

పదివేలు ఇస్తారట.. తీసుకుని సైకిల్‌కి ఓటేయండి

మంగళగిరిలో జగన్ డబ్బును ఏరులై పారిస్తున్నాడు. ఓట్ల కొనుగోలుకు రూ.300 కోట్లను కేటాయించారు. అదంతా పాపపు సొమ్మే! ఇసుక, మద్యం, గంజాయిలో అడ్డగోలుగా దోచుకున్న డబ్బిది. ఓటుకు రూ.10 వేల చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఏం పర్వాలేదు.. ఓటర్లు నిరభ్యంతరంగా ఆ డబ్బును తీసుకోవచ్చు. అదంతా జనం నుంచి దోచుకున్న డబ్బే. ఐదేళ్లుగా ఒక్కో ఓటరు నుంచి జగన్ లక్ష రూపాయల వంతున దోచుకుని ఇపుడు ఆ సొమ్ములో పదో వంతును మళ్లీ మీకే ఇస్తున్నాడు. ఆ డబ్బును ఓటర్లు తీసుకుని ఓటుమాత్రం రాష్ట్ర భవిష్యత్తు కోసం శ్రమించే తమకే అంటే సైకిల్ గుర్తుపైనే వేయాలి.

- ఓటర్లకు నారా లోకేశ్ పిలుపు

మీ డబ్బు మాకొద్దు

ఈ దఫా మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారింది. గత ఎన్నికల్లో ఓటమి పాలైన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అప్పటి నుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టి కొనసాగించారు. సొంత నిధులు ఖర్చు చేసి పలువురికి ఆర్థికసాయం అందించారు. ఉపాధి అవకాశాలు కల్పించారు. దీంతో అక్కడ టీడీపీకి భారీ మెజార్టీ ఖాయమన్న ప్రచారం జరుగుతుంది. అయితే తొలుత లోకేశ్‌ను ఓడించాలని వైసీపీ శతవిధాలా ప్రయత్నాలు చేపట్టింది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు గమనించి లోకేశ్‌కు వచ్చే మెజార్టీని అయినా తగ్గించాలని ప్రణాళికలు రూపొందించింది. ఈ క్రమంలో భారీగా డబ్బు పంపిణీ ద్వారా ఓటర్లకు గాలం వేస్తున్నది. ఒక్కో ఓటరుకు రూ.3 వేలు చొప్పున గడపగడపకు ఆ పార్టీ కార్యకర్తలు వెళ్లి గురువారం నుంచి పంచడం ప్రారంభించారు. అయితే చాలామంది ఓటర్లు మీ డబ్బు మాకు అవసరం లేదు.. మాకు లోకేశ్ ద్వారా ఎంతో మే లు జరిగిందని ముఖానే చెప్పి తలుపులు మూ సేస్తున్నారు.


మాచర్ల సభకు హాజరైన జనసందోహం

మాచర్ల.. మార్మోగింది

- జనసంద్రంలా ప్రజాగళం
- వర్షంతో సభకు రాలేకపోయిన చంద్రబాబు
- ఒంగోలు నుంచి ఆన్‌లైన్‌లో ప్రసంగించిన అధినేత

మాచర్ల టౌన్/నరసరావుపేట, మే 10 (ఆంధ్రజ్యోతి): జనం.. జనం.. మాచర్ల జన సంద్రమైంది. ఎటుచూసినా జనమే.. ఇసు కేస్తే రాలనంతా జనం. జయజయధ్వానాలతో మాచర్ల మారుమోగింది. చంద్రబాబు ప్రజాగళం సభకు జనం పోటెత్తారు. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా వివిధ ప్రాంతాల నుంచి గొడుగులు చేత బూని మధ్యాహ్నం మూడున్నర గంటలకే మాచర్లకి తరలివచ్చారు. మాచర్లలోని శ్రీశైలంరోడ్డులో శుక్రవారం ప్రజాగళం సభకు నేతలు ఊహించని స్థాయిలో జనం తరలి వచ్చారు. అయితే వర్షం కారణంగా సభకు హెలికాప్టర్‌లో చంద్రబాబు రాలేకపోయారు. దీంతో అభిమానులు కొంత నిరుత్సాహానికి లోనయ్యారు. ఇది గ్రహించిన చంద్రబాబు ఒంగోలు నుంచి ఆన్‌లైన్ ద్వారా ప్రసంగించి వారిలో జోష్ నింపారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రత్యక్షంగా హాజరై ప్రసంగించిన దాని కన్నా గంభీరమైన ఉపన్యాసాన్ని వీడియోగ్రఫీ ద్వారా వినిపించారు. పౌరుషాల గడ్డ పల్నాడు ప్రజలందరికీ వందనం అంటూ ప్రసంగం మొదలుపెట్టారు. ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచకాలను ఎండగట్టారు. పిన్నెల్లిని విమర్శించిన సందర్భంలో సభికులు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. ఐదేళ్ల జగన్ అరాచకంపై ఆవేదన, కసి ఉంది.. జగన్‌రెడ్డిని ఓడించాలనే ఆవేశం మీలో ఉంది.. ఆ ఆవేశం తిరుగుబాటుగా కనిపిస్తోందని శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. కుప్పంతో సమానంగా మాచర్లను చూసుకుంటానని హామీ ఇచ్చారు. వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేసి పల్నాడుకు నీరిస్తానని తెలిపారు. ఆ తర్వాత మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తా.. బానిస సంకెళ్ల నుంచి విముక్తి కలగడానికి ఎంతో సమయం లేదని తెలిపారు. నా ప్రాణం పోయే వరకు నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉంటా. మాట ఇచ్చానంటే ఆరు నూరైనా సమస్య పరిష్కరించడానికే కృషి చేస్తానన్నారు.


ప్రసంగిస్తున్న బ్రహ్మారెడ్డి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మధుబాబు తదితరులు

మిస్టర్ పిన్నెల్లీ కథలు కట్టి పెట్టు : చంద్రబాబు

విధ్వంసకారుడు, దోపిడీదారుడు, సైకో ఏకమైతే జగన్‌రెడ్డి. పల్నాడులో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడాడు. పంటలతో పల్నాడు పచ్చగా ఉండాలని నేను తపిస్తే.. జగన్‌రెడ్డి రక్తంతో తడిపేశాడు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్లలో చేసిన అరాచకాలు అన్నీఇన్ని కావు. పోలీసుల్ని అడ్డం పెట్టుకుని హత్యా రాజకీయాలకు, హింసకు తెరలేపాడు. టీడీపీ కార్యాలయాలు తగలబెట్టాడు. ఇళ్లపై దాడులు చేశాడు. రౌడీ రాజకీయాల్ని తుదముట్టిస్తా. మిస్టర్ పిన్నెల్లీ కథలు కట్టి పెట్టు. మాచర్లలో తిరుగుబాటు మొదలైంది. విప్లవంగా మారుతోంది. ప్రతి ఘటనకూ రిటర్న్ గిఫ్ట్ ఇస్తా. పల్నాడులో పసుపు జెండా నిలబెట్టడం కోసం త్యాగాలు చేసిన కార్యకర్తలను మరచిపోను. ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య, జల్లయ్య లాంటి కార్యకర్తలకు ఈ వేదికగా నివాళులర్పిస్తున్నా. పీకపై కత్తి పెట్టి జై జగన్ అంటే వదిలేస్తామన్నా ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి వ్యక్తిని మరచిపోను. ఒక కార్యకర్త పార్టీని ఎంతగా ప్రేమిస్తాడో చంద్రయ్య ఓ ఉదాహరణ. పల్నాడులో 30 మంది కార్యకర్తల్ని వైసీపీ రౌడీలు పొట్టన పెట్టుకున్నా ఏ కార్యకర్తా వెనక్కి తగ్గలేదు.

మిమ్మల్ని నమ్ముకున్నా : బ్రహ్మారెడ్డి

మిమ్మల్ని నమ్ముకొని బరిలోకి వచ్చా.. రెండున్నరేళ్లుగా అధికారపార్టీకి వ్యతిరేకంగా ప్రజాపోరాటాలు చేశా.. పేదలు కడగండ్లను తీరుస్తానని కంటతడితో చెప్పారు. మాచర్లలో పరిస్థితి ఛంబల్‌లోయలో కన్నా దారుణంగా ఉంది. పెద్దదొర, చిన్న దొరలకు ముగింపు పలకకపోతే మన జీవితాలు వృథా అవుతాయి. పిన్నెల్లి సోదరులు వేలకు వేలు డబ్బులు చెల్లించి ఓట్లను కొనుగోలు చేస్తున్నారు. జనం నోళ్లుగొట్టి వక్రమార్గంలో సంపాదించిన డబ్బులు ఎంతైనా ఖర్చు పెడతారు. ఓటే ఆయుధంగా భావించి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి. తప్పుడు కేసులు పెట్టారు. కార్లు కాల్చేశారు. బాధితులపైనే కేసులు పెట్టి కుటుంబాలకు దూరం చేసిన గుడుంబా సోదరులకు సోమవారం జరిగే ఎన్నికల్లో గట్టిగా గుణపాఠం చెప్పి ఇంటికి పంపించాలి.

సూపర్ 6తో సక్సెస్ : శ్రీకృష్ణదేవరాయలు

సూపర్ 6 పథకాలతో మా విజయం పూర్తిస్థాయిలో సక్సెస్ అవుతుంది. మాచర్ల నియోజకవర్గంలో తాగు, సాగునీరు లేదు. మేము గెలిచిన ఏడాదిలోపు వరికపూడిశెల పూర్తి చేసి నీరందిస్తాం. వాటర్‌గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తాం. సాగర్ కుడి కాల్వను స్థిరీకరించి గోదావరి జలాల ద్వారా ఆయకట్టుకు నీరందిస్తాం. బ్రహ్మారెడ్డి మాచర్లకి ఒంటరిగా వచ్చారు.. మీ బలంతో గెలిపించాలి

ఓట్ల పండక్కి.. వస్తున్నారు

- రైళ్లు, బస్సు సర్వీసులన్నీ ఇప్పటికే ఫుల్
- ఓటు వేయాలనే పట్టుదలతో ప్రయాణం
- దూర ప్రాంతాల నుంచి స్వస్థలాలకు రాక
- హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నుంచి అధిక సంఖ్యలో
- ఓటర్ల కోసం కొందరు అభ్యర్థులు ప్రత్యేకంగా రవాణా ఏర్పాట్లు
- చార్జీలను పెంచిన ట్రావెల్స్.. హైదరాబాద్‌కు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

జాతరలా తరలివస్తోన్న ఓటర్లు



గుంటూరు, బాపట్ల, నరసరావుపేట, మే 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి కాదు.. దసరా సెలవులు లేవు.. అయినా దూర ప్రాంతాల నుంచి ప్రజలు స్వస్థలాలకు తరలివస్తోన్నారు. ఓటు వేయాలనే పట్టుదలతో పండుగలకు వస్తోన్నట్లు తరలివస్తోన్నారు. ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు ఓట్ల పండుగకు సొంతూళ్లకు తరలివస్తోన్నారు. సొంతూరుకి వచ్చి ఓటు వేసేందుకు ఇతర రాష్ట్రాలో ఉన్న ఓటర్లు ఉత్సాహం చూపుతున్నారు. స్వచ్ఛందంగా కొందరు ఓటర్లు ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో రైళ్లు, బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ముందస్తు ఏర్పాట్లు చేసుకోని వారు ప్రత్యేక వాహనాల్లో బయల్దేరారు. ఈ నెల 11 (రెండో శనివారం), 12 (ఆదివారం), 13 (పోలింగ్ రోజు) వరుస సెలవు దినాలు కావడంతో శుక్రవారం సాయంత్రం నుంచే స్వస్థలాలకు ప్రయాణమయ్యారు. శుక్రవారం వివిధ కారణాలతో రాలేకపోయిన వారు శని, ఆదివారాల్లో స్వస్థలాలకు వచ్చేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. ఉద్యోగులే కాకుండా చికిత్స రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్న వారు కూడా ఓటు వేయాలని పట్టుదలతో వస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పలు నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. ప్రతి ఓటును గెలుపుకు కీలకంగా భావిస్తున్న తరుణంలో అభ్యర్థులు తమ నియోజకవర్గాల పరిధిలో ఓటర్లుగా నమోదై ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారిని స్వస్థలాలకు రప్పించడానికి వారం రోజుల నుంచి కసరత్తు చేస్తున్నారు. ఫోన్ చేయడం, వారి రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై వివరాలు అడిగి వారు రావడానికి కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చారు. దీంతో ఓటు వేసేందుకు పలువురు ఆసక్తితో స్వస్థలాలకు బయల్దేరారు. సైబరాబాద్‌లో ఉద్యోగాలు, ఉపాధి పొందిన వారిలో వేల మంది ఆ రుణాన్ని తీర్చుకోవాలని భావించి తరలివస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర నగరాలతో పాటు వివిధ ప్రాంతాల్లో జిల్లాకు చెందిన వేల మంది ఉద్యోగ, ఉపాధి రీత్యా ఉంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే చాలామంది రైళ్లు, బస్సుల్లో టిక్కెట్లు బుకింగ్ చేసుకున్నారు. ప్రత్యేక రైళ్లు, ఆర్టీసీ నిత్యం ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నా వాటిలో టిక్కెట్లు రిజర్వు అయిపోయాయి. ప్రైవేటు ఆపరేటర్లు టిక్కెట్ చార్జీలను పెంచేశారు. ట్రావెల్స్‌లో హైదరాబాద్ నుంచి రూ.2 వేల నుంచి రూ.3 వేలు, బెంగళూరు నుంచి అయితే టిక్కెట్ ధర రూ 4 వేలు పలుకుతోంది. ఈ రేట్లకు టిక్కెట్ కొనుగోలు చేద్దామన్నా దొరికే పరిస్థితి లేదు. హైదరాబాద్ నుంచి ఏసీ స్లీపర్‌లో రూ.2,601 చార్జీగా నిర్ణయించారు. బెంగళూరు ఇతర ప్రాం తాల నుంచి కూడా బస్సుల్లో టిక్కెట్లు బుక్ అయిపోయాయి. ఈ క్రమంలో సొంత ఖర్చులతో వచ్చిన వారికి ఆ మొత్తం తిరిగి చెల్లిస్తామనే హామీని ఇస్తూ ఓటర్లను అభ్యర్థులు స్వగ్రామాల బాట పట్టిస్తున్నారు. టిక్కెట్లు లభించక ఇబ్బందులు పడుతున్న వారి కోసం హైదరాబాద్ నుంచి ఆయా పార్టీల అభ్యర్థులకు చెందిన అనుచరులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. గుంటూరు, బాపట్ల జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల కు కనీసం 50 వేల మందికిపైగా ఇతర ప్రాంతాల్లో నివ సిస్తున్న ఓటర్లు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో దాదాపు 35 నుంచి 40 వేల మంది ఓటర్లు ఉండగా వారిలో ఎక్కువ మంది స్వస్థలాలకు రానున్నట్లు సమాచారం. దీంతో జిల్లా పరిధిలో ఆర్టీసీ శుక్రవారం రాత్రి నుంచి దాదాపు 50 ప్రత్యేక సర్వీసులను హైదరాబాద్ నుంచి నిర్వహిస్తున్నది.

13న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

● సంయుక్త కార్మిక కమిషనర్ శ్రీనివాస్ కుమార్ వెల్లడి

గుంటూరు(తూర్పు), మే 10: ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈనెల 13న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని ఉమ్మడి గుంటూరు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలోని పరిశ్రమలు, సినిమా హాల్స్ ఇతర దుకాణదారుల యాజమానులకు సంయుక్త కార్మిక కమిషనర్ ఎస్ శ్రీనివాస్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. సదరు సెలవు రోజున కార్మికుల వేతనాలలో ఎటువంటి తగ్గింపు చేయవద్దని తెలిపారు. నిబంధనలు పాటించకపోతే సదరు యాజమానికి జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమస్యలు, ఫిర్యాదుల కోసం 94925 55145 నెంబరును సంప్రదించాలని సూచించారు.

వస్త్రవ్యాపారి ఇంటిపై ఐటీ దాడులు

● గురువారం తెల్లవారుజాము నుంచే మొదలైన సోదాలు

మంగళగిరి, మే 10: స్థానిక మంగళగిరి మెయిన్‌బజారులో ఉన్న ప్రముఖ వస్త్ర వ్యాపారి ఇంటిపై ఐటీ అధికారులు దాడులు చేశారు. మెయిన్‌బజారుకు అనుబంధంగా వున్న భాగవతులవారి వీధిలో ఉంటున్న సదరు వ్యాపారి ఇంట్లో గురువారం తెల్లవారుజాము నుంచి ఈ దాడులు కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. నగరంలో భారీ వస్త్ర దుకాణాన్ని నిర్వహిస్తుండడంతో పాటు వడ్డీలు, చిట్స్ వంటి ఇతర వ్యాపారాలను కూడ ఈ వ్యాపారి నిర్వహిస్తూ వుంటారు. ఐటీ అధికారులు కచ్చితమైన సమాచారం మేరకే ఈ దాడులు చేసినట్టు తెలుస్తోంది. గురువారం తెల్లవారుజామునుంచి మొదలైన ఈ సోదాలు శుక్రవారం సాయంత్రం వరకు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. వ్యాపారి నివాసం అండర్‌గ్రౌండ్‌లో అయిదు అడుగుల ప్రత్యేక లాకర్‌ను చాలా పకడ్బందీగా ఏర్పాటు చేసుకున్నట్టు ఐటీ అధికారులు తమ సోదాలలో గుర్తించారంటున్నారు. ఈ లాకర్‌లో వందల కిలోల కొద్దీ కొన్ని వెండి వస్తువులు, మరికొన్ని బంగారు ఆభరణాలు, బంగారు బిస్కెట్లు, పెద్దఎత్తున చెక్కులు, ప్రామిసరీ నోట్లు, మరికొన్ని డాక్యుమెంట్లు ఉన్నట్టు చెబుతున్నారు. రూ.కొన్ని కోట్ల నగదును కూడ ఐటీ అధికారులు కనుగొన్నట్టు ప్రచారం జరుగుతోంది. పూర్తి వివరాలు ఇంకా వెల్లడి కావల్సి ఉంది.



యడ్లపాడు సొసైటీ స్థలంలో భోజనాల కోసం వైసీపీ నాయకులు వేసిన టెంట్లు

ఎన్నికల నిబంధనల ఉల్లంఘన

● సొసైటీ స్థలంలో టెంట్లువేసి భోజనాలు

యడ్లపాడు, మే 10: ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పార్టీ తరపున ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించరాదని నిబంధనలు ఉన్నా ఖాతరు చేయడం లేదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు యడ్లపాడులో రోడ్‌షో నిర్వహించాడు. రోడ్‌షోలో పాల్గొన్న వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు. యడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయ ఆవరణలో టెంట్లువేసి భోజనాలను వడ్డించారు. ఒక పక్క ఎంపీడీవో కార్యాలయం, మరోవైపే పంచాయతీ కార్యాలయం, ఎదురుగా తహసీల్దార్ కార్యాలయం ఉన్నా ఏ అధికారి కూడా సదురు కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయక పోవడం విశేషం.

అపూర్వ ఆదరణ

● మీరు చూపిన కృతజ్ఞతను అభివృద్ధి రూపంలో తిరిగి ఇస్తా
● పెమ్మసాని చంద్రశేఖర్
● ప్రత్తిపాడు మండలంలో రోడ్‌షో
● అన్ని గ్రామాల్లో బూర్ల, పెమ్మసానిలకు బ్రహ్మరథం



రోడ్ షోలో మాట్లాడుతున్న పెమ్మసాని పక్కన బూర్ల రామాంజనేయులు

ప్రత్తిపాడు, మే 10: మీరు మాపై చూపుతున్న కృతజ్ఞతను అభివృద్ధి రూపంలో తిరిగి ఇస్తానని తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ప్రత్తిపాడు మండలంలోని యనమదల, ఈదులపాలెం, నడింపాలెం, రావిపాటివారిపాలెం, ప్రత్తిపాడు, గొట్టిపాడు గ్రామాలలో ప్రత్తిపాడు అసెంబ్లీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులుతో కలిసి ఆయన రోడ్ షో నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తల నడుమ జరిగిన ఈ రోడ్‌షోకు గ్రామస్థులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. పెమ్మసాని, బూర్ల వస్తున్నారని తెలిసిన తెలుగుదేశం పార్టీ అభిమానులు గంటల తరబడి రోడ్డుపై నిలబడి వారి కోసం వేచి చూశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపును ఆపడం ఎవరి తరం కాదన్నారు. అవినీతి సొమ్ముతో ఆంధ్రులను కొనలేరని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల మీదే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టే పరిస్థితి ఇక్కడ ఉందన్నారు. దళిత డాక్టర్‌ను మాస్క్ అడిగిన పాపానికి ఏ విధంగా చేశారో.. దళిత డ్రైవర్‌ను చంపి ఎలా డోర్ డెలివరి చేశారో అందరూ చూశారా లేదా అని ప్రశ్నించారు. ఉద్యోగులను బిచ్చగాళ్లగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ఉద్యోగులు తన వద్దకు వచ్చి ఒకటో తేదీన జీతం పడే విధంగా చూడాలని కోరారన్నారు. పోలీసులు సంఘ వ్యతిరేక శక్తులుగా, అధికారులను బానిసలుగా మార్చి, వారి చేత తప్పులు చేయించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వేల కోట్ల రూపాయలు దోచి నేడు గ్రామాలలో పంచుతున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇంత డబ్బు పంచుతున్నారంటే ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాక్షి యాజమాన్యానికి లీగల్ నోటీసులు

● నాపై చేసిన ఆరోపణలకు 10 రోజుల్లో మీ ఛానెల్‌లోనే క్షమాపణ చెప్పాలి..
● లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవు
● డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హెచ్చరిక

గుంటూరు, మే10(ఆంధ్రజ్యోతి): తనపై చేసిన అసత్య ఆరోపణలపై గుంటూరు పార్లమెంటు కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సీరియస్‌గా స్పందించారు. సాక్షి యాజమాన్యానికి శుక్రవారం ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది డీ. కోటేశ్వరరావు ద్వారా లీగల్ నోటీసులు పంపించారు. సాక్షి తెలుగు టీవీ ఛానెల్ (ఇందిరా టెలివిజన్ లిమిటెడ్) చైర్మన్ వైఎస్ భారతిరెడ్డి, డైరెక్టర్ యర్రంరెడ్డి ఈశ్వరప్రసాదరెడ్డి, హోల్ టైమ్ డెరెక్టర్ బండి రాణిరెడ్డికి ఆయన లీగల్ నోటీసులు జారీ చేశారు. సాక్షి ఛానల్‌లో ఈనెల 5వ తేదీన తనపై ఆయనొక ఎన్నారై.. అడ్డదిడ్డంగా డబ్బు సంపాదించారు.. చంద్రబాబును ఆశ్రయించి 200 కోట్లు ముట్టజెప్పి గుంటూరు పార్లమెంటు సీటు కొట్టేశారు. చిన్నబాబుకు 100 కోట్లు ప్యాకేజీ ఇచ్చారు' అంటూ తప్పుడు కథనాల ప్రసారం చేయడంతో పాటు యూట్యూబ్‌లో అదేపనిగా ప్రసారం చేశారని ' 'ప్రపంచ వ్యాప్తంగా వేలాది మంది, తన మిత్రులు, బంధువులు, సహచరులు, రాజకీయ ప్రముఖులు ఆ ప్రసారాలను చూశారని, అసత్య ఆరోపణల వల్ల తన పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగిందని పెమ్మసాని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ సాక్షిఛానెల్, యూట్యూబ్‌లలో అయితే తనపై తప్పుడు ఆరోపణలు చేశారో అవే ఛానెళ్లలో పది రోజుల్లో తనకు క్షమాపణ చెబుతూ ప్రసారాలు చేయాలని, రూ. 100 కోట్లు నష్ట పరిహారం చెల్లించాలని ఆ లీగల్ నోటీసులో డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాను తీసుకునే సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులవుతారని పెమ్మసాని చంద్రశేఖర్ హెచ్చరించారు.

ఏ ముఖం పెట్టుకుని మళ్లీ వస్తారు?

● జగన్‌ను ప్రశ్నించిన ప్రత్తిపాటి



ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మే 10: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చిలకలూరిపేట ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఏ ముఖం పెట్టుకుని ఇక్కడకు ఎన్నికల ప్రచారానికి వస్తారని మాజీమంత్రి, చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రశ్నించారు. సీఎం జగన్ ప్రచారం నిమిత్తం చిలకలూరిపేటకు రానున్న నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్ నాయుడితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఇక్కడికి వచ్చినప్పుడు జరిగిన సభలో ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. యడవల్లిలోని దళితులకు సాగు భూమి పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అలానే 98శాతం పూర్తయిన 4,512 టిడ్కో ఇళ్లు ఐదేళ్లుగా ఎందుకు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వలేదని అన్నారు. జగనన్న కాలనీల పేరిట జరిగిన భారీ అవినీతిలో జగన్, స్థానికమంత్రి పాత్ర ఏమిటో కూడా ప్రజలకు చెప్పాలన్నారు. రజిని అడిగిందని రూ.65 కోట్లు నిధులు ఇస్తున్నట్లు ఊదరగొట్టిన జగన్, తర్వాత ఒక్కరూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు, చిలకలూరిపేట దాహార్తి తీర్చే అమృత్ పథకం ఎందుకు పూర్తిచేయలేదనీ నిలదీశారు. 35 వేలమంది ముస్లింలు నివసించే చిలకలూరిపేటలో ఆటోనగర్ పూర్తిచేసి ఉంటే మహీంద్రా, టాటాలు వంటి పెద్ద కంపెనీలు వచ్చే అవకాశం ఉన్నా దానిని ఎందుకు పట్టించుకోలేదన్నారు. అనంతరం మాట్లాడిన మల్లెల రాజేష్ నాయుడు చిలకలూరిపేట ప్రజలు పార్టీలకు అతీతంగా ఆలోచించి మోసంచేసిన వాళ్లను పక్కనపెట్టి మంచి చేసేవాళ్లకే అవకాశం ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీల విడదలరజిని చేసిన మొట్టమొదటి మోసం డబ్బులు వసూలు చేయడమేనన్నారు. చిలకలూరిపేట రైతులను, దళితులను మోసంచేసి వ్యాపారుల నుంచి దండుకుంటున్న విడదల రజినీని ఇక్కడ తరిమితరిమి కొడతారనే భయంతో జగన్‌రెడ్డిని బతిమిలాడుకొని గుంటూరు పారిపోయిందన్నారు. ఇప్పుడు చిలకలూరి పేట సరిహద్దులు కూడా తెలియని వ్యక్తి మనోహర్‌ను ఇక్కడకు తెచ్చార న్నారు. అతడు గుంటూరులో చేసిన దందాలు సరిపోక ఇక్కడికి వచ్చి కాపు కులాన్ని అడ్డుపెట్టుకొని మోసం చేస్తున్నారన్నారు. ఇవన్నీ గమనించే ప్రజలు ఈ ఎన్నికల్లో జగన్‌రెడ్డికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శంకర నేత్ర చికిత్సాలయ వైద్యులు

ఓటు వేయండి.. ఉచిత కంటి వైద్యాన్ని పొందండి

● ఓటు హక్కుపై అవగాహన కోసం వినూత్న ప్రయత్నం

తెనాలి, మే 10(ఆంధ్రజ్యోతి): ఓటు వేయండి.. వేసి వచ్చాక మీచేతి వేలిపై ఉన్న సిరా చుక్కను చూపిస్తే చాలు... ఉచితంగా కంటి పరీక్షలు చేస్తాం. శుక్లాల ఆపరేషన్‌ల వంటివికూడా తక్కువ ధరలో చేస్తామంటూ తెనాలిలోని శంకర నేత్ర చికిత్సాలయం ఓ ఆఫర్‌ను గోడప్రతుల ద్వారా విడుదల చేసింది. ఓటు హక్కు విలువ తెలియచేయటం, వారి హక్కును సద్వినియోగం చేసుకునేలా వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు ఈ అవకాశాన్ని ఇస్తున్నామని ఆస్పత్రి ఎండీ డాక్టర్ నదెళ్ల స్వాతి తెలిపారు. ఈమేరకు శుక్రవారం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ నెల 13న పోలింగ్‌లో పాల్గొని ఈ నెల 31వ తేదీలోపు ఎపుడు వచ్చి వేలిపై ఉన్న సిరా గుర్తును చూపితే అపుడు ఉచితంగా కంటి పరీక్షలు చేస్తామన్నారు.

పోలీసు అధికారుల నియామకం

నరసరావుపేట, మే10: మాచర్ల నియోజకవర్గంలో వైసీపీకి కొమ్ముకాస్తున్న ముగ్గురు పోలీసు అధికారులను ఎన్నికల కమిషన్ బదిలీ చేయగా ఆయా స్థానాల్లో కొత్తగా పోలీసు అధికారులను నియమిస్తూ శుక్రవారం ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. కారంపూడి సీఐగా టీపీ నారాయణస్వామి, మాచర్లపట్టణ సీఐగా బీ.బ్రహ్మయ్య, వెల్దుర్తి ఎస్‌ఐగా ఎం.వెంకట్రావులను నియమించింది. వైసీపీ అనుకూలంగా ఉంటున్నారన్న ఆరోపణలతో మాచర్ల పట్టణ సీఐ పీ.శరత్‌బాబు, కారంపూడి సీఐ బీ.చిన్నమల్లయ్య, వెల్దుర్తి ఎస్‌ఐ వంగా శ్రీహరిలను బదిలీచేసిన విషయం తెలిసిందే.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

మంగళగిరి సిటీ, మే 10: బైకుపై వెళుతున్న ఓ విద్యార్థిని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే కన్నుమూశాడు. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సత్తెనపల్లికి చెందిన గాడిద పాటి నవీన్ (16) ఇటీవలే పదవ తరగతి ఉత్తీర్ణత సాధించాడు. నవీన్ తండ్రి తాడేపల్లిలోని ఓ అపార్టుమెంటులో వాచ్‌మెన్‌గా పని చేస్తుంటాడు. తండ్రి వద్దకు వచ్చిన నవీన్ శుక్రవారం ఉదయం ఎవ్వరికీ చెప్పకుండా ద్విచక్ర వాహనంపై బయటికి వచ్చాడు. మంగళగిరి మండలం ఆత్మకూరు హ్యాపీ రిసార్ట్స్ వద్దకు వచ్చేసరికి సర్వీసు రోడ్డులో ఎదురుగా వస్తున్న కారు నవీన్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికలకు విద్యుత్ శాఖ

ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు

గుంటూరు, మే 10: ఈనెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో గుంటూరు జిల్లావ్యాప్తంగా సర్కిల్ కేంద్రంతో పాటు డివిజనల్ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ ఆవుల మురళీకృష్ణయాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించా మన్నారు. 24 గంటలు నిరంతరం సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. గుంటూరు సర్కిల్ కార్యాలయం కంట్రోల్ రూమ్ సెల్ 9440817526, గుంటూరు టౌన్-1 డివిజన్ 9440817527, తెనాలి డివిజన్ 9440817535, బాపట్ల డివిజన్ 9491 052945, నరసరావుపేట డివిజన్ 9440817539, మాచర్ల డివిజన్ 9440817531లను ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు వాటిల్లినా వెంటనే ఆయా కంట్రోల్ రూమ్‌లకు ఫోన్ చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

రాజుపాలెం, మే10: గుంటూరు-మాచర్ల రహదారిపై మండల పరిధిలోని రాజుపాలెం గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు... ఏలూరు మండలం ప్రతికూలంక గ్రామానికి చెందిన బలే విజయకుమార్(34) లారీడ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిసున్నాడు. ఈక్రమంలో విజయకుమార్ మాచర్ల పట్టణంలో సిమెంటు లారీలో లోడు చేసుకోని ఏలూరుకు బయల్దేరాడు. మార్గం మధ్యలోని రాజుపాలెం గ్రామ సమిపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వద్దకు చేరుకొంది. లారీ వెనుక టైర్ గాలి తగ్గినట్టు ఉంటే లారీని ఆపి టైర్‌ను చెక్ చేసుకునే పనిలో నిమగ్నమయ్యాడు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న లారీ అతివేగంతో వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో విజయకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై షామీర్‌బాషా సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

క్వారీల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీ

● రూ.1.49లక్షల అపరాధరుసుం విధింపు

యడ్లపాడు, మే 10: మెటల్ క్వారీల్లో మైనింగ్ విజిలెన్స్ విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 8న నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో బిల్లులు లేకుండా మెటల్ తరలిస్తున్న రెండు టిప్పర్‌లతోపాటు లోడింగ్‌కు ఉపయోగిస్తున్న రెండు ఎస్కవేటర్‌లను అధికారులు సీజ్‌చేశారు. వెంకటరమణ స్టోన్ క్రషర్‌కు చెందిన ఒక ఎస్కవేటర్ రెండు టిప్పర్‌లు, బాబా స్టోన్ క్రషర్‌కు చెందిన ఎస్కవేటర్‌ను సీజ్ చేసిన అధికారులు స్టేషన్‌కు తరలించారు. శుక్రవారం వెంకటరమణ స్టోన్ క్రషర్‌కు చెందిన వాహనాలకు మైనింగ్ అధికారులు రూ.1.49లక్షలు అపరాధ రుసుం విధించి వసూలు చేశారు. కాగా బాబా క్రషర్‌కు చెందిన ఎస్కవేటర్‌కు సంబంధించి అపరాధరుసుం విధించలేదని విజిలెన్స్ ఏడీ శివాజి తెలిపారు.

మూడు ముక్కలాటతో రాష్ట్రం నాశనం

● 1606వ రోజుకు ఆందోళనలు..



తుళ్లూరులో నినాదాలు చేస్తున్న రైతులు, మహిళలు

తుళ్లూరు, మే 10: విజనరికి ఓటు వేయాలని, విధ్వంసకుడిని ఇంటికి పంపాలని రాష్ట్ర ప్రజలకు, రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు విజ్ఞప్తి చేశారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్, మూడు రాజధానులు వద్దు అంటూ ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు 1606వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. అమరావతిని అభివృద్ధి చేయమని హైకోర్టు చెప్పిన పెడచెవిన పెడుతున్న జగన్‌రెడ్డి ప్రజల గోడు ఎలా వింటాడన్నారు. నియంత పాలన మనకొద్దని, విజన్ ఉన్న నాయకుడిని ఎన్నుకుందామని విజ్ఞప్తి చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	155, 164,175
చికెన్ విత్ స్కిన్	300.00
చికెన్ స్కిన్ లెస్	310.00

రాక్షస పాలనని అంతమొందిద్దాం..

● బ్రాహ్మణ సమాజం పిలుపు

గుంటూరు, మే 10: రాష్ట్రంలో రాక్షసపాలనని 'ఓటు' తో అంతమొందిద్దాం... జగనాసుర సంహారానికి ముహూర్తం ఖరారు చేసిన త్రిమూర్తులు... అన్ని వర్గాలు కలసికట్టుగా కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకుందాం... అని బ్రాహ్మణ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు శుక్రవారం బ్రాహ్మణ చైతన్య వేదిక, అర్చక సేవా సంఘం సంయుక్తంగా గుంటూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ, అర్చక సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ త్రేతా యుగం, ద్వాపర యుగంలో రాజ్య పరిపాలనలను సక్రమంగా నిర్వహించకుండా రాజులు, మునులు, ప్రజలు, దేవతలపై అప్పట్లో రాక్షసులు దాడులకు దిగుతూ హింసలకు గురిచేస్తూ హత్యలు దోపిడీలు చేస్తూ అరాచకం సృష్టించే వారని, అలాంటి సందర్భంలో బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరులు వివిధ రూపాల్లో అవతారాలు ఎత్తి రాక్షసులను సంహరించే వారన్నారు. అలానే ఈ కలియుగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనే రాక్షస మనస్తత్వం కలిగి మాయ మాటలు చెప్పి ఒక్క ఛాన్స్ అని ప్రజల్ని మోసం చేసి గత ఐదేళ్లుగా క్రూర రాక్షస పరిపాలన కొనసాగించాడన్నారు. అతని పాలనలో ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు, అన్ని కుల, మత వర్గాల వారు అనేక హింసలకు, దాడులకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. రాక్షసుడు అని తెలియక నమ్మి మోసపోయామని ప్రజలు, ప్రతిపక్షాలు వాపోతున్న సమయంలో ఆ త్రిమూర్తులు ఎన్నికల రూపంలో ప్రజల చేతిలో ఈ రాక్షసుడిని అంతమొందించేందుకు ఈనెల 13 తేదీన ముహూర్తం ఖరారు చేశారన్నారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ముస్లిం, క్రిస్టియన్, మార్వాడి కుటుంబాలు, వివిధ కులవర్గాలవారు ఈ ప్రభుత్వ విధానాలపై తిరగబడి త్రిమూర్తులు ఇచ్చిన అవకాశాన్ని ఓటు అనే ఆయుధంతో ఈ జగనాసురుడ్ని సంహరించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కొప్పర్తి సీతారమేష్, బొడ్డుపల్లి శ్రీనివాసు, నల్గొండ రాధాకృష్ణమూర్తి, బందా శశిధర్, వేదాంతం శ్రీనివాస్, ప్రతాప ప్రసాద్, లంకా రవి, ఐలూరి శ్రీనివాస్, వడ్డమాను ప్రసాద్, చిలుమూరు ఫణి, ఐలూరి నాని పాల్గొన్నారు.

ముస్లిం లీగ్ పార్టీ వైసీపీకి మద్దతు ప్రకటించలేదు

● సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటనని తీవ్రంగా ఖండిస్తున్నాం
● ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బషీర్ అహ్మద్

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): ముస్లిం లీగ్ పార్టీ వైసీపీకి మద్దతు ప్రకటించిందని సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన ప్రకటనను ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది బషీర్ అహ్మద్ తీవ్రంగా ఖండించారు. వాస్తవంగా ఓటమి భయం పట్టుకున్న వైసీపీ ముస్లిం లీగ్ ఓట్లను దొంగలించడం కోసం లెటర్ హెడ్‌పై ఇండియన్ ముస్లిం లీగ్ అనే పేరుతో నకిలీ సంస్థను ఏర్పాటు చేసి ఈ అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై గుంటూరులోని పట్టాభిపురం పోలీసుస్టేషన్‌లో ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. స్వయం ప్రకటిత ఇండియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించుకున్న హుస్సేన్ బాషా, అతని సహచరులు తోటి కుట్రదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైసీపీ కేంద్ర కార్యాలయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సజ్జల కావాలనే ఈ నకిలీ సంస్థతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయించాడని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీని ఎదుర్కొనలేక దొంగ దెబ్బలు తీయడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. దీంతో ముస్లింలు ఎవరు వైసీపీ వైపు లేరని కేవలం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ వైపే ఉన్నారని స్పష్టమైనది అన్నారు. ఇటువంటి కుట్ర చిల్లర పనులను మానివేయాలని సజ్జలను హెచ్చరించారు. తమ పార్టీ ఎవరికి కూడా మద్దతు ప్రకటించలేదని తాము అసెంబ్లీ ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేస్తున్నామని ప్రజలు గమనించాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



బెల్లంకొండ సమావేశంలో మాట్లాడుతున్న రఫీ

ముస్లింలకు తీరని అన్యాయం చేసిన జగన్

● రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు రఫీ

బెల్లంకొండ, క్రోసూరు, మే10: రాష్టంలో ముస్లింలకు సీఎం జగన్‌రెడ్డి తీరని అన్యాయం చేశారని టీడీపీ మైనార్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రఫీ ఆరోపించారు.. శుక్రవారం ఉదయం బెల్లంకొండ, క్రోసూరులోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ముస్లిం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రఫీ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి చైర్మన్‌లను కుర్చీలకే పరిమితం చేశారని విమర్శించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్వలాభం కోసం ముస్లింలను వాడుకున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అమలైన పథకాలను తొలగించారని, ముస్లిం బరియల్ గ్రౌండ్‌లకు ప్రహరీ నిర్మిస్తామని హామీలు ఇచ్చి విస్మరించారన్నారు. ముస్లింల రిజర్వేషన్‌లో చంద్రబాబు నాయుడు స్పష్టమైన వైఖరిని ప్రకటించారన్నారు. రిజర్వేషన్‌ల పట్ల వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం వస్తే ముస్లింలకు అన్ని విధాలా న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో మైనార్టీ సెల్ నాయకులు సలాం, బెల్లంకొండ మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, బెల్లంకొండ వైస్ సర్పంచ్ సుభానీ, గ్రామ టీడీపీ అధ్యక్షులు ఇబ్రహీం, ముస్తఫా, చిట్టి, సయ్యద్ జబ్బార్, సయ్యద్ మజీద్, సర్పంచ్ జ్యోతి సముద్రం, మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. క్రోసూరులో రాష్ట్ర షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మస్తాన్, క్రోసూరు మాజీ వైస్ ప్రెసిడెంట్ షేక్ ముస్తఫా, పెదకూరపాడు మండల వైస్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

దళిత బిడ్డల పాలిట శకుని మామ జగన్

● మాల మహానాడు వ్యవస్థాపకుడు మల్లెల వెంకట్రావు



మల్లెల వెంకట్రావు

పొన్నూరుటౌన్, మే10: రాజ్యాంగ సంక్షేమ పథకాలను రద్దు చేసి దళిత బిడ్డల పట్ల శకుని మామగా జగన్ రెడ్డి మారాడని మాల మహా సభ వ్యవస్థాపకుడు మల్లెల వెంకట్రావు ఆరోపించారు. శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వెంకట్రావు మాట్లాడుతూ జగన్ నవరత్నాలు, ఎస్సీ ఎస్టీలకు సమాధి రాళ్లుగా మారాయని దుయ్యబట్టారు. వైసీపీ మేనిఫెస్టో టిష్యూ పేపర్‌గా పేర్కొన్నారు. దళితుల సానుభూతి ఓట్లతో గద్దెను ఎక్కిన జగన్ రెడ్డి అధికారం వచ్చిన తర్వాత 9 వేల ప్రాథమిక పాఠశాలను రద్దు చేశారని ధ్వజమెత్తారు. ఉద్యోగాల్లో ప్రమోషన్ల జాబితాలో రిజర్వేషన్ల రద్దును వైసీపీ ప్రభుత్వంలో జరిగిందని ఆరోపించారు. దళితులకు ఇన్ని పథకాలు రద్దు చేసిన జగన్‌ను కొందరు ఉద్యమకారులు నిస్సిగ్గుగా సమర్ధించటం అనైతిక చర్య అని అన్నారు. పాలక వర్గాల పాదాల వద్ద దళితుల రాజ్యాంగ హక్కులను పణంగా పెట్టడమేనని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 82 మంది మాలలను చంపిన వైసీపీ మూకలకు దళిత ఉద్యమ మేధావులు ఏవిధంగా మద్దతు ఇస్తారని మల్లెల ప్రశ్నించారు. రాయితీలు, సంక్షేమ ఫలాలు రద్దు చేసిన జగన్ మంచి పాలకుడో, జగన్ భజనలు చేస్తున్న దళిత మేధావులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత మేధావులు పేరుతో దళిత ద్రోహులకు భజన చేస్తున్న అద్దె మైకులతో ఎస్సీ, ఎస్టీలు జాగరూపుతో ఉండాలని హెచ్చరించారు. జగన్ రద్దు చేసిన పథకాలు తిరిగి ప్రారంభం కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

60,876 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మే 10 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 51,030 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 60,876 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 18,866 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	17500
నెంబరు. 5	10000	16000
273	10500	13000
341	9000	17000
4884	10000	13000
సూపర్ 10	9000	16000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20000
బ్యాడిగి	10000	14000
దేవనూరు డీలక్స్	9000	13000
తెల్లకాయలు	5000	11000

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



యరపతినేనికి హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

వైసీపీ హయాంలో దళితులకు అన్యాయం

● ఎన్నికల ప్రచారంలో యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, మే 10: రాష్ట్రంలో వైసీపీ పాలన అధికారంలోకి వచ్చాక దళితులకు తీరని అన్యాయమే జరిగిందని గురజాల నియోజకవర్గ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని 17వ వార్డులో ఎన్నికల ప్రచారంలో యరపతినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో ఎస్సీ కాలనీలు ఏవీ అభివృద్ధికి నోచుకోలేదని, క్రిస్మస్ కానుక, అంబేద్కర్ విదేశీ విద్యను అమలు చేయలేదన్నారు. విద్యావంతులైన దళిత యువతీ యువకులకు ఈ ఐదేళ్లలో అర్హతను బట్టి ఏమైనా ఉద్యోగాలిచ్చారా.. జాబితా చెప్పాలని యరపతినేని ప్రశ్నించారు. దళితులను ఓటు బ్యాంక్‌గానే ఉపయోగించుకున్న వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో ఏ ఒక్క పథకమైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు. అదే విధంగా మీ ఆస్తులకు మీరు హక్కుదారులు కాకుండా జగనే హక్కుదారుగా వుండేవిధంగా కొత్తగా తెచ్చిన భూహక్కు చట్టంతో మీ ఆస్తులన్నీ వైసీపీ నేతలవై పోతే మీరేమి చేస్తారంటూ ప్రశ్నించగా మేము ఓటెయ్యం అంటూ ప్రజలు చెప్పుకొచ్చారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలును, గురజాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను సైకిల్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించుకుంటే మీ అందరికీ సంక్షేమాన్ని అందించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు.

హారతులు ఘన స్వాగతం.. ముందుగా మహిళలు హారతులు, ఘనస్వాగతం పలికారు. ఎంఆర్‌పిఎస్, దళిత నేతలతో కలిసి యరపతినేని డప్పు కొట్టారు. కార్యక్రమంలో పాండురంగ శ్రీను, మందా డేవిడ్, వర్ల రత్నం, కరుణాకర్, మునగా వెంకట్, గద్దల నాగభూషణం, ఎమ్మార్పీఎస్ నేతలు బాబు, కోటేశ్వరి, సుశీలతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



డప్పు దరువేస్తున్న యరపతినేని

ఘర్షణలు పడితే నష్టపోయేది మీరే..

● గ్రామస్థులతో ఎస్పీ బిందుమాధవ్

దాచేపల్లి, మే 10: ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలు పడొద్దని, వాటివల్ల మీరే నష్టపోతారని ఎస్పీ బిందుమాధవ్ సమస్యాత్మక గ్రామాల్లోని ప్రజలను ఉద్దేశించి అన్నారు. శుక్రవారం ఎస్పీ దాచేపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్యంతసమస్యాత్మక గ్రామాలైన పొందుగల, రామాపురం, గామాలపాడు, నడికూడి, దాచేపల్లి, తంగెడ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు వివిధ సూచనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలతో ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఓటరు స్వేచ్ఛగా వారి ఓటును వినియోగిం చుకోవాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై 9440796184 నెంబరుకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాల్సిందిగా సూచిం చారు. ఎస్పీతో పాటు ఎస్‌బీ సీఐ ప్రభాకర్, సీసీ కోటేశ్వరరావు, దాచేపల్లి ఉమెన్ ఎస్ఐ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల వాటా కాపాడే సత్తా చంద్రబాబుకే ఉంది

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్

గురజాలటౌన్, మే 10: రాష్ట్రంలో మాదిగల వాటా కాపాడే సత్తా చంద్రబాబుకే ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ అన్నారు. పట్టణంలోని వీఎంఏఎస్ క్లబ్‌లో శుక్రవారం జరిగిన మాదిగ సంఘీయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ హయాంలో మాదిగలకు ఎంతో మేలు జరిగిందని, ప్రస్తుత ఎన్నికల్లో మనమంతా టీడీపీకి అండగా నిలవాలని అన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మాదిగలను దారుణంగా మోసం చేశారన్నారు. ఎస్సీలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందకుండా చేశారన్నారు. కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. మాదిగలను అన్ని విధాల ఆదుకున్నది కేవలం చంద్రబాబు మాత్రమే అన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కత్తి చలమరాజు, కత్తి ప్రసంగి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీ నేతల మధ్య ఘర్షణ

కారంపూడి, మే10: మండలంలోని ఇనుపరాజుపల్లిలో శుక్రవారం టీడీపీ, వైసీపీ నేతల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గత రాత్రి టీడీపీ వారు వస్తుండగా వైసీపీ నేత ఒకరు వాహనం అడ్డుపెట్టి దూషణకు దిగారు. అప్పుడు పోలీసులు జోక్యంచేసుకొని సర్దిచెప్పగా వెళ్లిపోయారు. అనంతరం శుక్రవారం వైసీపీ నేత ఒకరు టీడీపీ నేతను ఫోన్లో దూషిస్తూ రెచ్చగొట్టాడు. ఆ ఫోన్ మాటలను ఆ వ్యక్తి బంధువు వినడంతో అతను ఫోన్‌ను తీసుకొని నేలకేసికొట్టాడు. దీంతో ఘర్షణ పెద్దదైంది. ఎస్ఐ రామాంజినేయులు వైసీపీకి చెందిన నలుగురిపై, టీడీపీకి చెందిన నలుగురిపై కేసు నమోదు చేశారు.

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా

నాగోతు శౌరయ్య



నాగోతు శౌరయ్య

నకరికల్లు, మే 10: టీడీపీ పల్నాడుజిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్యను టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా నియమిస్తూ గురువారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కే.అచ్చెన్నాయుడు నియామక పత్రాన్ని విడుదల చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గం, నకరికల్లు మండలం, తురకపాలెం గ్రామానికి చెందిన నాగోతు శౌరయ్య గ్రామస్థాయి రాజకీయాల్లో అడుగు పెట్టిననాటి నుంచి అంచలంచలుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర స్థాయిగా నేతగా ఎదిగారు. 1977 నుంచి 1988 వరకు ఆయన తురకపాలెం ఉపసర్పంచ్‌గా, 1988 నుంచి 2001 వరకు 2సార్లు సర్పంచ్‌గా పనిచేశారు. 2001నుంచి 2006వరకు నకరికల్లు మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2002 నుంచి 2006 వరకు ఉమ్మడి గుంటూరుజిల్లా ఎంపీపీల అసో సియేషన్ అధ్యక్షుడిగా, 2003 నుంచి 2006 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీపీల సంఘ అధ్యక్షుడిగా శౌరయ్య పనిచేశారు. ఈ సందర్భంగా శౌరయ్య మాట్లాడుతూ.. అంకితభావంతో కష్టపడి పనిచేస్తే టీడీపీలో సముచిత స్థానం లభిస్తుందనటానికి తన నియామకమే ఒక నిదర్శనమనిన్నారు. తన నియామ కానికి కారణమైన టీడీపీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, కన్నా లక్ష్మీనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.

అవసరానికి ఆపద్బాంధవుడు శౌరయ్య

టీడీపీలో ఎవరికి ఏ అవసరం మొచ్చినా ఆదుకోవటంలో శౌరయ్య ముందంజలో ఉంటారు. నకరికల్లు మండలంతో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు తలెత్తి ఆస్పత్రిపాలైతే సాయం కోసం ముందుగా శౌరయ్య వద్దకే వెళుతుంటారు. అలాగే దేవాలయాలు, చర్చిలు, మసీదుల నిర్మాణం, అభివృద్ధికి శౌరయ్య విరాళాలు అందిస్తూంటారు.

అభ్యర్థుల గెలుపునకు అనితర కృషి ..

ప్రస్తుత ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేటలో ఎంపీ అభ్యర్థి లావుశ్రీకృష్ణదేవరాయల గెలుపునకు శౌరయ్య తన వంతు కృషిచేస్తున్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ ఆశించిన సందర్భంలో మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా అవకాశం లభించలేదు. ఇందుకుగాను అధిష్ఠానం శౌరయ్యకు టీడీపీ రాష్ట్రస్థాయి పదవి నిచ్చి సముచిత స్థానం కల్పించింది. శౌరయ్యకు రాష్ట్ర స్థాయి పదవి రావటం పట్ల టీడీపీ కార్యాలయంలో ఆయనను పలువురు సత్కరించారు.



తన నియామకానికి కృషి చేసిన కన్నా లక్ష్మీనారాయణను సత్కరిస్తున్న శౌరయ్య

అసమర్థపాలనతో అరిష్టాలు

● టీడీపీ పల్నాడుజిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్
● మాచర్లలో టీడీపీ కూటమి ఆధ్వర్యంలో బహిరంగ సభ
● వాతావరణం అనుకూలించక రాలేకపోయిన చంద్రబాబు
● వీడియో ప్రసంగంతో శ్రేణుల్లో ఫుల్ జోష్..
● భారీ సంఖ్యలో హాజరైన నియోజకవర్గ ప్రజలు



ప్రజలకు అభివాదం తెలుపుతున్న బ్రహ్మారెడ్డి, జంగా, కొమ్మాలపాటి

మాచర్లటౌన్, మే 10: సీఎం జగన్ అసమర్థ పాలన అనేక అరిష్టాలకు దారి తీసిందని, రాష్ట్రం అన్ని విధాలా వెనుకబాటుకు గురైందని, ప్రజలు తీవ్రంగా నష్టపోయారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని శ్రీశైలంరోడ్డులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సభకు రావాల్సి ఉండగా వాతావరణం అనుకూలంచకపోవడంతో రాలేకపోయారు. కానీ ఫోన్ ద్వారా చంద్రబాబు తన ప్రసంగాన్ని నియోజకవర్గ ప్రజలకు వినిపించారు. సభలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిలు ఎంతో ఉద్వేగపూరి తంగా ప్రసంగించి ప్రజలను ఆలోచింపచేశారు. అనంతరం కొమ్మాల పాటి మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే, ఆయన తమ్ముడు, వైసీపీ శ్రేణులు మాచర్ల ప్రజలను చెప్పు కింద తేలులా భావించారని, అయితే ఆ తేలు ఏ రోజుకైనా వారికి ప్రమాకరంగా మారుతుందన్న విషయాన్ని మరిచిపోయి అనేక అకృత్యాలకు పాల్పడ్డారని మండి పడ్డారు. సభకు వచ్చిన ప్రజల పౌరుషం, తెగువ చూస్తుంటే ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపు ఖాయమైనట్టేనని అన్నారు. బ్రహ్మారెడ్డి, శ్రీకృష్ణదేవరా యలు ప్రజలకు మంచిచేయాలనే సదుద్దేశంతో ఉన్నారని, వారిని తప్పక గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.



చంద్రబాబు ప్రసంగాన్ని ట్రాక్టరుపై నిల్చుని వింటున్న టీడీపీ నేతలు

పార్టీ మారాల్సిన పరిస్థితులు కల్పించారు : ఎమ్మెల్సీ జంగా

తాను, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పార్టీ మారాల్సిన పరిస్థితులను వైసీపీ అధినాయకత్వం కల్పించిందని, పల్నాడులో హత్యలు, అకృత్యాలు నిత్యకృత్యంగా మారాయని, సహజ సంపదను దోచుకున్నారని, ఈ క్రమంలో పల్నాడును అభివృద్ధి పథంలో పయనింపజేద్దామని తాము పార్టీ మారామని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే పీఆర్కేపై జంగా రుసరుసలాడారు. గదిలో ఉన్న పిల్లిని అదే పనిగా కొడుతుంటే ఏదో ఒక సమయంలో ఎదురు తిరుగుతుందని, అవే పరిస్థితులు మాచర్లలో రాబోతున్నాయని జోస్యం చెప్పారు. అటు బ్రహ్మారెడ్డిని, ఇటు లావును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

విజయోత్సవ సభను తలపిస్తోంది : మధుబాబు

ఈ జన సందోహం చూస్తుంటే ఎన్నికల ప్రచార సభలా లేదని, విజయోత్సవసభను తలపిస్తోందని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు అన్నారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే భారీ మెజార్టీతో గెలవడం ఖాయమనిపిస్తుందన్నారు. దీంతో మాచర్ల నియోజకవర్గంలో బానిస సంకెళ్లు తెగిపోయినట్లేనని పేర్కొన్నారు.

వైసీపీ ఏ అభివృద్ధి చేయలేదు : ధారునాయక్

మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ ఎటువంటి అభివృద్ధి చేయలేదని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారునాయక్ పేర్కొన్నారు. టీడీపీ కేడర్‌పై దౌర్జన్యాలు ఎక్కువయ్యాయన్నారు. ఓటును ఆయు ధంగా వాడి ఈ ఎన్నికల్లో బ్రహ్మారెడ్డి, శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, పులి హరి, నక్షత్రపు ప్రసాద్, గుమ్మడి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కాంగ్రెస్ నేత బసివిరెడ్డి

మండలంలోని విజయపురిసౌత్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ ఎన్ బసివిరెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పట్టణంలోని బహిరంగ సభలో కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిలు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బసివిరెడ్డితోపాటు మోహన్‌కృష్ణారెడ్డి, సత్యకృష్ణ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

అంబులెన్స్‌కు దారివ్వండి.. ఎన్నికల ప్రచార సభ నిర్వహిస్తుండగా మధ్యలో అంబులెన్స్ రాకను చూసి బ్రహ్మారెడ్డి మైకులో అంబులెన్స్‌కు దారివ్వాలని కూటమి శ్రేణులను కోరారు. ఇసుకేస్తే కిందకు రాలనంతగా జనం ఆ ప్రాంతంలో ఉన్నప్పటికీ తమ నాయకుడి పిలుపు మేరకు తక్షణమే స్పందించి అంబులెన్స్‌కు దారిచ్చారు.



సభకు భారీగా తరలివచ్చిన కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు

అధికారంలోకి రాగానే

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు..

● సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ
● టీడీపీ నేతలతో కలసి జీవో పత్రాలు దహనం చేసి నిరసన



ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో పత్రాలను దహనం చేస్తున్న కన్నా

సత్తెనపల్లి, మే 10 : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామని సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘు రామ్ నగర్‌లో గల తన కార్యాలయం వద్ద వైఎస్ జగన్ ప్రవేశ పెట్టిన ల్యాండ్ టైటిలింగ్ జీవో పత్రాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి కన్నా దహనంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భూములను కాజేసేందుకై ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అన్నారు. దేశంలో ఇప్పటి వరకు బీజేపీ రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రంలో ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు కాలేదన్నారు. మరి ఈ చట్టం చేయటానికి జగన్ ఎందుకు తొందర పడ్డారని ఆయన ప్రశ్నించారు. ప్రజల భూములను కబ్జా చేసేందుకే వైఎస్ జగన్ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చిందన్నారు. 2023 అక్టోబరు 31 నుంచే జీవోను అమల్లోకి తెచ్చిందన్నారు. దీనికి చైర్‌పర్సన్, కమిషన్ సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబరు 29న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. చట్టం పై ప్రజల్లో వ్యతిరేకత రావటంతో ఎన్నికల్లో ప్రజలను మోసం చేయటానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదని నాటకాలు ఆడుతున్నారన్నారు. జగన్‌కు ఓటు వేయటం అంటే మన మన భూమి హక్కుల పై ఉన్న అధికారాన్ని వైసీపీ నాయకులకు కట్టబెట్టడమేనన్నారు. ప్రజలంతా రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.



గుండ్లపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కన్నా, శౌరయ్య

గుండ్లపల్లిలో కన్నా ప్రచారం ..

నకరికల్లు: మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అబ్దుల్ గఫూర్‌ను పరామర్శించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కన్నా కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి నాగోతు శౌరయ్య, కరాలపాటి వలి, అహమ్మద్, బండా సుభాని తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో ఆస్తులు గల్లంతే..

● మన ఆస్తి....మన హక్కు టీడీపీ నినాదం
● గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, మే 10: రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్నివర్గాలను అణచివేసే దిశగానే జగన్ పాలన సాగిస్తున్నాడని గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జీవో వస్తే తాతల తండ్రుల నుండి వారసత్వంగా, కష్టార్జితంగా సంపాదించుకున్న ఆస్తుల క్రయవిక్రయాలను అధికారుల అనుమతితోనే జరుపుకోవాల్సి వుంటుందన్నారు. మీ ఆస్తులకు సంబంధించిన దస్తావేజుల ఒరిజినల్ పత్రాలన్నీ అధికారుల వద్ద వుండటంతో హక్కులన్నీ వైసీపీ ప్రభుత్వానికి చెందే విధంగా జగన్‌రెడ్డి దుర్మార్గ చట్టాన్ని అమలు చేస్తున్నాడన్నారు. ఒరిజినల్ పత్రాలన్నీ వారివద్ద వుంటే బ్యాంక్‌ల్లో తనఖాపెట్టి ప్రభుత్వమే రుణం పొందితే ఇక మీ ఆస్తికి రుణం ఇచ్చే దాఖలాలు వుండబోవన్నారు. జగన్‌రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో మీ ఆస్తి మీది కాబోదని....మీ ఆస్తి మీదే అని నిరూపించుకోవాలంటే సంబంధిత అధికారి ఒప్పుకుంటేనే అప్పీల్ చేసుకునే అవకాశం వుంటుందన్నారు. ఆఅధికారి ఒప్పుకోకుంటే కోర్టులకు వెళ్లే అవకాశం అమ్మకం, కొనుగోలుదారులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దుర్మార్గమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే రద్దుచేస్తామని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించరన్నారు. రాష్ట్రంతో పాటు గురజాల నియోజకవర్గ ప్రజలు, ఆస్తిదారులందరూ ఓసారి విజ్ఞతతో ఆలోచించి మీ ఆస్తికి మీరే హక్కుదారులుగా వుండాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలును, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని యరపతినేని కోరారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

● లావు మేఘన ఓటర్లకు పిలుపు



ప్రచారంలో లావు మేఘన..

నకరికల్లు, మే 10 : నరసరావుపేట ఎంపీ కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న లావు శ్రీ కృష్ణ దేవరాయలను, సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లావు మేఘన కోరారు. శుక్రవారం రాత్రి ఆమె నకరికల్లు మండలంలోని జల్లాపేట తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ చిన్నారిని ఆప్యాయంగా అక్కున చేర్చుకొని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పల్నాడు జిల్లా సమగ్ర అభివృద్ధికి శ్రీ కృష్ణ దేవరాయలు కట్టుబడి పనిచేస్తారని, నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కన్నా కృషిచేస్తారని ఓటర్లకు వివరించారు. శ్రీకృష్ణ దేవరాయలు ఎమ్మెల్యే అభ్యర్థిగా కన్నాకు సైకిల్‌గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మహిళలు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు.

టీడీపీలోకి 100 కుటుంబాలు

అమరావతి, మే 10: మండల కేంద్రమైన అమరావతిలో వైసీపీ నుండి ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన సుమారు 100కుటుంబాలు పెదకూరపాడు నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరారు. విజయవాడ రోడ్‌లోని ఎస్టీ కాలనీకి చెందిన జయంపు కుమారి గణపతి, ఎస్టీ సంఘ అధ్యక్షుడు ఏటగిరి శివయ్య, ఇండ్ల నాగరాజు తదితరులకు ప్రవీణ్ టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా బీజేపీ నాయకులు ఆలోకం సుధాకర్‌బాబు, యం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలోకి చేరిన ఎస్టీ సంఘ వాసులతో భాష్యం ప్రవీణ్



ఊటుకూరులో రోడ్ షో నిర్వహిస్తున్న భాష్యం ప్రవీణ్

మోసానికి చిరునామా జగన్‌రెడ్డి

● ఊటుకూరు రోడ్ షోలో భాష్యం ప్రవీణ్

క్రోసూరు, మే 10 : మోసానికి, వంచనకు సీఎం జగన్‌ను చిరునామాగా చెప్పవచ్చునని పెదకూరపాడు నియోజక వర్గ టీడీపీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ విమర్శించారు. శుక్రవారం క్రోసూరు మండలం ఊటుకూరులో భాష్యం ప్రవీణ్ రోడ్ షో నిర్వహించారు. తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి వేగుంట రాణి ఆధ్వర్యంలోని మహిళలు భాష్యం ప్రవీణ్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రవీణ్ మాట్లాడుతూ ఒక్క చాన్స్ పేరుతో అధకారంలోకి వచ్చి దోపిడీ, దౌర్జన్యం, అరాచకాలు సృష్టించటం ద్వారా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడన్నారు. ఐదు సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో సహా అన్ని వర్గాల ప్రజలు జగన్ అరాచకానికి గురైన వారేనన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఐతేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, శ్రీకృష్ణదేవరాయలుని గెలిపించాలని కోరారు.



లగడపాడులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న భాష్యం ప్రవీణ్

మీ సేవ కై వచ్చా...ఆశీర్వదించి గెలిపించండి

పెదకూరపాడు : మీ సేవకై వస్తున్నానని, ఆశీర్వదించి గెలిపంచాలని భాష్యం ప్రవీణ్ అన్నారు. పెదకూరపాడు మండలంలోన లగడపాడులో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ అభివాదం చేసుకుంటూ గ్రామ పుర వీధుల్లో ప్రచార రథంపై నుంచి ఆయన ప్రసంగించారు. ఆయన వెంట జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాదు, మండల టీడీపీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, వట్టికూటి శివరామకృష్ణయ్య తదితరులు ఉన్నారు.



వేల్పూరులో ఎన్నికల ప్రచారంలో భాష్యం ప్రవీణ్

సూపర్ - 6 పథకాలు విజయానికి శోపానాలు

అచ్చంపేట: మేనిఫెస్టోలోని సూపర్ - 6 పథకాలు కూటమి అభ్యర్థుల విజయానికి సోపానాలని భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేల్పూరు గ్రామంలో టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో ప్రవీణ్ మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరు సైకిల్‌గుర్తుపై ఓటు వేసి తనను, శ్రీకృష్ణదేవరాయలుని గెలిపించాలని కోరారు.

మండలంలోని చెరుకుంపాలెం గ్రామంలో భాష్యంలావణ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



యర్రం కోటేశ్వరరావు(ఫైల్)

సీనియర్ న్యాయవాది మృతి

సత్తెనపల్లి,మే10:పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది యర్రం కోటేశ్వరరావు(87) గురువారం సాయంత్రం ఆయన స్వగృహంలో మరణించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కోటేశ్వరరావుకు ఇరువురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శనివారం ఉదయం 11గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని కుమారుడు విజయకుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన మృతదేహన్ని సందర్శించి నివాలర్పించిన వారిలో కన్నా నాగరాజు, సూర్యప్రకాశ రావు, పిన్నమనేని పాములయ్య, ఎమ్ఎస్ఆర్ ఆంజనేయులు, పట్టణానికి చెందిన పలువురు న్యాయవాదులు, ప్రముఖులు ఉన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకునిగా కూడా కొనసాగారు.


దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేస్తున్న జీవీ ఆంజనేయులు

వ్యాపారులపై.. అరాచకాలు


వ్యాపారుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న యరపతినేని (ఫైల్)

- భూ ఆక్రమణలు, అక్రమ కేసులు..
- ఈ స్థలం జోలికి రావద్దంటూ బోర్డులు పెట్టాల్సిన దుస్థితి
- ఆర్యవైశ్యుల చూపు.. టీడీపీ వైపు..
- లక్కీ డిప్ పెట్టినా కాసు సమావేశానికి వెళ్లని వైనం
- యరపతినేని మీటింగ్‌కు భారీ ఎత్తున హాజరు

గుంటూరు సిటీ, పిడుగురాళ్ల:

'హలో ఎలా ఉన్నారు? ఏమిటి ఈ మధ్య దాచేపల్లిలో క్వారీ కొన్నారట. ఎవరికి చెప్పి కొన్నారు. నాకు ఒక మాట చెప్పాలి కదా. నాకు చెప్పకుండా కొంటే నడుస్తుందా. మర్యాదగా బేరం రద్దు చేసుకోండి.'

- సున్నం, ముగ్గు రాయి వ్యాపారితో గురజాల వైసీపీ ముఖ్య నేత

సాధారణంగా ఒక భూమి కొనుగోలు చేయాలంటే అందుకు ఎవరి అనుమతి అవసరం లేదు. కానీ గురజాల నియోజకవర్గంలో గత ఐదేళ్లలో కొనాలన్నా.. అమ్మాలన్నా ముఖ్య నేత అనుమతి తీసుకోవాలిసిందే. అందుకు భిన్నంగా జరిగిందా అంతే సంగతి. చివరకు సున్నం, ముగ్గురాయి మిల్లులకు రాయి ఎంత మేరకు తోలాలో కూడా ఆయనే నిర్ణయిస్తారు. పల్వరైజింగ్ మిల్లల నుంచి సరుకు ఎవరికి ఇవ్వాలో కూడా ఆయనే చెబుతాడు. గత ఐదు సంవత్సరాలు పిడుగురాళ్ల, దాచేపల్లి లోని మైనింగ్ క్వారీ, మిల్లులు యజమానులు కేవలం ఉత్సవ విగ్రహాలు మాత్రమే. కమాండ్ కంట్రోల్ అంతా వైసీపీ ముఖ్య నేతదే. ఇటువంటి పెత్తందారీ విధానంతో విసిగిపోయిన వ్యాపారులు ఇప్పుడు వారి సమయం వచ్చాక విశ్వరూపం చూపిస్తున్నారు. వైసీపీ నేతలు ఈ బజారున వస్తే ఆ బజారు నుంచి వెళ్లిపోతున్నారు. చివరికి ఎమ్మెల్యే హోదాలో కాసు మహేష్‌రెడ్డి లైమ్ సిటీలో లక్కీ డీప్ పెట్టి మీటింగ్‌కి రమ్మన్నా రాలేమంటూ మొఖం మీద చెప్పేశారు. అదే రోజు సాయంత్రం కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్లలో పెట్టిన సమావేశానికి సుమారు 3 వేల 500 మంది హాజరై టీడీపీ పట్ల తమ వైఖరిని స్పష్టం చేశారు.


దాచేపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త ఆక్రమించిన ఆర్యవైశ్యుల షాపింగ్ కాంప్లెక్స్


పిడుగురాళ్లలో ఆర్యవైశ్యుల స్థలాలలో వెలసిన బోర్డులు

దయచేసి దీని జోలికి రావద్దంటూ..

వాస్తవానికి గురజాల నియోజకవర్గంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి రాకముందే నానా అరాచకాలు జరిగాయి. గొడవలకు దూరంగా ఉండే ఆర్యవైశ్యుల ఆస్తుల లక్ష్యంగా భూమాఫియా రెచ్చిపోయింది. స్థానిక వైసీపీ నేతల అండదండలతో వైశ్యులకు చెందిన ఖాళీ స్థలాలను కబ్జా చేశారు. వాటికి దొంగ పత్రాలు సృష్టించి వివాదాలను రేపారు. ఉదాహరణకు పిడుగురాళ్లలో ఉడత సీతారామయ్య అనబడే ప్రముఖునికి చాలా ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఆయన మరణించిన తర్వాత కొందరు వైసీపీ నేతలు వాటిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. చివరకు ఆయన కుమారుడు వారి వద్దకు వెళ్లి కప్పం చెల్లించి తన భూమిని తాను కాపాడుకున్నాడు. దాచేపల్లిలో చిట్టిప్రోలు రత్నాకర్‌కు చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌ను అక్కడి మునిసిపల్ చైర్‌పర్సన్ భర్త ఆక్రమించుకున్నాడు. ఖాళీ చేయమంటే లేపేస్తా అంటూ బెదిరిస్తున్నారు. ఇటువంటి ఉదంతాలకు గురజాల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కొదవలేదు. వైసీపీ నేతలు భూ ఆక్రమనలకు బెంబేలెత్తిన వ్యాపారులు వారి ఖాళీ స్థలాల వద్ద ఈ స్థలం మాది దయచేసి దీని జోలి రావద్దంటూ బోర్డులు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను వైసీపీ వ్యక్తులు అప్పనంగా ఆక్రమించుకుంటున్న దుర్మార్గమైన పరిస్థితి వ్యాపారుల్లో ఆ పార్టీ పట్ల ఆగ్రహం కలిగించింది. దాంతో గురజాల నియోజకవర్గంలోని ఆర్య వైశ్యులు టీడీపీ వైపు పూర్తిగా మొగ్గుచూపుతున్నారు.

పల్వరైజింగ్ మిల్లులపై కేసులు

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పిడుగురాళ్ల, దాచేపల్లిలోని సున్నం, ముగ్గురాయి మిల్లుల యజమానులు కంటి నిండా నిద్రపోయిన రోజులు లేవు. నిజాయితీగా వ్యాపారం చేసుకొని వేలాదిమందికి ఉపాధి చూపించే వారిపై వైసీపీ ప్రభుత్వం కత్తి కట్టినట్లు ప్రవర్తించింది. అనేకమార్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో మిల్లులపై దాడులు చేయించారు. కరెంటు వినియోగం ఆధారంగా పన్నులు కట్టాలంటూ తాకీదులు ఇప్పించారు. ఒక్కో మిల్లు యజమానికి రూ.10 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు తాకీదులు అందినట్లు తెలుస్తుంది. అంత మొత్తం ప్రభుత్వానికి చెల్లించాలంటే మిల్లుల యజమానులు వారి ఆస్తులు అమ్మి కట్టాల్సిందే. వాస్తవంతో పొంతన లేకుండా వైసీపీ ప్రభుత్వం వ్యాపారుల విషయంలో దుందుడుకుగా ప్రవర్తించింది. దీని పట్ల వ్యాపారుల్లో తీవ్ర అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న గురజాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు వ్యాపారులకు సంఘీభావం తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో అక్రమ కేసులను రద్దు చేయిస్తానని హామీ ఇవ్వటంతో వ్యాపారులు టీడీపీకి జై కొడుతున్నారు.

ఆదాయం హరీ..

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిడుగురాళ్ల, దాచేపల్లి మైనింగ్ వ్యాపారులు పూర్తిగా నష్టాలను చవిచూశారు. వ్యాపారంలోకి వేరే వ్యక్తులు ప్రవేశించడంతో వారి ఆదాయానికి భారీగా గండిపడింది. సున్నం, ముగ్గురాయి రేటును బయట వ్యక్తులు నిర్ణయించే పరిస్థితి ఉండటంతో వ్యాపారులు పెట్టిన పెట్టుబడులు కూడా రాక నష్టపోవాల్సి వచ్చింది. మైనింగ్ వ్యాపారులకు గత ఐదేళ్లలో జరిగిన నష్టం అంతకుమునుపు ఎన్నడూ జరగలేదు. మైనింగ్ వ్యాపారంలో వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో బయట వ్యక్తులు బాగుపడ్డారు తప్ప వ్యాపారులకు లబ్ధి చేకూరలేదు. ఇప్పుడు ఈ పాపాలే వైసీపీని వెంటాడుతున్నాయి. వైసీపీకి ఈ ఎన్నికల్లో ఓటు వేయబోమని వ్యాపారులు మొఖం మీదే చెప్పేస్తున్నారు.

ప్రగతికి.. ఆనవాళ్లు

- జీవీ హయాంలో వినుకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలు
- శివశక్తి ఫౌండేషన్‌ద్వారా నిరుపేదలకు ఉచిత కంటి వైద్యశిబిరాలు

వినుకొండటౌన్, మే10: టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గెలుపే ఖాయంగా, మెజార్టీ లక్ష్యంగా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో జీవీకి ప్రజలు అడుగడుగున బ్రహ్మారథం పడుతున్నారు. ఆంజనేయులుతోపాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు వ్యూహాత్మకంగా మెజార్టీ లక్ష్యంగా పావులు కదుపుతుండడంతో వైసీపీలోని ముఖ్యనేతల సైతం కూటమి ప్రభుత్వం వైపు మొగ్గుచూపుతున్నారు.

గతంలో వినుకొండ పట్టణం, మండలంలో జీవీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. సుమారు 21 ఎకరాల ఎన్ఎస్‌పీ స్థలాన్ని మున్సిపాలిటీకి అప్పగించారు. వినుకొండ ప్రజలను ఎన్నో సంవత్సరాలుగా వేధిస్తున్న మంచినీటి సమస్య పరిష్కారం కోసం జలజీవన ప్రవంతి పథకం క్రింద రూ.159కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఎన్ఎస్‌పీ ఈఈ కార్యలయం నిర్మాణంతోపాటు డీపీ భవన నిర్మాణం చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల హాస్టల్ భవనాలను నిర్మించారు. కాలనీ ఆవరణలోని జీఎంసీ బాలయోగి గురుకుల పాఠశాలలోని పదవ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువుకునేందుకు వీలుగా సుమారు 4కోట్లతో నూతన భవనాన్ని నిర్మించారు. హనుమాన్‌నగర్ ఫైర్‌స్టేషన్ వద్ద సుమారు 11లక్షల సామర్థ్యం గల మంచినీటి ట్యాంక్ నిర్మాణం, తల్లిపిల్లల ఆసుపత్రి వద్ద రెండు భారీ తాగునీటి ట్యాంకర్ల నిర్మాణం చేపట్టారు. సుమారు రూ.42 కోట్లతో, 58.78కిలోమీటర్ల పొడవన సీసీ రోడ్లు నిర్మించారు. పట్టణంలో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలను 30పడకల ఆసుపత్రిగా పునఃరుద్ధరించి రోగులకు వైద్యులను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎన్ఎస్‌పీ కాలనీ ఆవరణలో గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు శాశ్వత భవనాలను నిర్మించారు. తిమ్మాయపాలెం రోడ్డులో గోవధశాల నిర్మాణం, వర్మికంపోస్టు ప్లాంట్ నిర్మాణం చేపట్టారు.

వినుకొండ మండలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలుగా కంచర్ల వద్ద కోట్ల రూపాయలు విలువచేసే క్లస్టర్ బేస్డ్ ఆర్వో ప్లాంట్‌ను నిర్మించి 23 గ్రామాలకు మంచినీరును అందించే విధంగా ప్లాంట్ నిర్మాణం చేపట్టారు. తిమ్మాయపాలెం గ్రామం వద్ద రూ.3కోట్లతో క్లస్టర్ బేసడ్ ఆర్వో ప్లాంట్‌ను మంజూరు చేయించారు. నడిగడ్డలో వాటర్ గ్రిడ్ పథకం ద్వారా 13 గ్రామాలకు నీటిని సరఫరా చేసేందుకు పైపులైన్ నిర్మాణంతోపాటు వాటర్ ట్యాంక్ పనులు చేపట్టారు. వెల్లటూరు రోడ్డులో 5వేల మందికి టిడ్కో ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరుచేసి సుమారు 1400 ఇళ్ళను నిర్మించారు. వినుకొండ పట్టణంలో సుమారు 4339 మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు 1324 పక్క ఇళ్ళ నిర్మాణం చేపట్టారు. చంద్రన్న బీమా పథకం క్రింద 27721 మందిని నమోదుచేసి 277 క్లైమ్‌ల కింద సుమారు రూ.5కోట్ల నిధులు అందించారు. మండలంలో 20తారురోడ్లు నిర్మాణం, మరమ్మత్తులకు సుమారు రూ.29కోట్లు వెచ్చించి పనులు పూర్తిచేశారు. మదమంచిపాడు ఆంజనేయస్వామి గుడివద్ద రూ.3కోట్ల 50లక్షలతో బ్రిడ్జినిర్మాణం చేపట్టారు. ఎన్‌టీఆర్ జలశిరి పథకం క్రింద రూ.6కోట్ల 45లక్షలతో 145బోర్లు ఏర్పాటు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా 27పనులకు 66లక్షల 16వేల నిధులు మంజూరు చేసి పనులు చేశారు. హార్టికల్చర్ ద్వారా 1358 మంది రైతులకు సుమారు 5కోట్ల రూపాయలతో డ్రిప్ ఇరిగేషన్ పనులు చేపట్టి రైతులకు అండగా నిలిచారు. ముఖ్యమంత్రి యువనేస్తం పథకం కింద 103మంది నిరుద్యోగులకు ప్రతి నెల 2వేల చొప్పున పంపిణీచేశారు. వినుకొండ నియోజకవర్గంలో రూ.2400 కోట్లతో అభివృద్ధి కేవలం ఐదు సంవత్సరాల్లో చేశారు. వినుకొండ పట్టణంలో 2015 మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3కోట్ల 12లక్షల నిధులు మంజూరు చేయించారు. ఎన్‌టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద రూ.13కోట్ల 50లక్షల రూపాయలతో 540 ఇళ్ళ నిర్మాణం చేపట్టారు. చంద్రన్న బీమా పథకం 28809మందిని నమోదుచేసి 238 క్లైమ్‌లకు రూ.3కోట్ల 36లక్షల నిధులు ఇప్పించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 64మంది లబ్ధిదారులకు 97లక్షలు, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 6మందికి 9లక్షలు, బీసీ కార్పొరేషన్ ద్వారా 73మందికి రూ.93లక్షలు, కాపు కార్పొరేషన్ ద్వారా 59మందికి 90లక్షలు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 80మందికి రూ.1కోటి 11లక్షలు, యువనేస్తం పథకం క్రింద 177 మందికి రూ.82లక్షలు పంపిణీచేశారు. మున్సిపాల్టి మర్కస్ మసీదు నిర్మాణానికి 10లక్షల రూపాయల నిధులు అందించారు. వినుకొండ పెద్ద కొండపై ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం ఘాట్‌రోడ్డు నిర్మణానికి రూ.7.50కోట్లు నిధులు మంజూరు చేయించారు. వినుకొండ శివయ్య స్థూపం సెంటర్‌లోని కూరగాయల మార్కెట్ నిర్మణానికి రూ.కోటి రూపాయలు నిధులు, స్టేడియం నిర్మణానికి రూ.2కోట్లు, కాపు భవన నిర్మాణానికి కోటి రూపాయలు, వినుకొండ అభివృద్ధితోపాటు ఎస్సీసబ్‌ప్లాన్ కింద 6కోట్లు, ఎస్టీసబ్ ప్లాన్ కింద కోటిరూపాయలు, మున్సిపాలిటీలో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం నిర్మణానికి రూ.2.90కోట్లు మంజూరు చేయించి వినుకొండ మండలంతోపాటు మున్సిపాల్టి అభివృద్ధికి కేవలం 5 సంవత్సరాల్లో జీవి ఆంజనేయులు చేసిన కృషిప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఇదిలా ఉండగా గత 20సంవత్సరాలుగా ప్రత్యక్షంగా నియోజకవర్గ పేద ప్రజలకు సేవే లక్ష్యంగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు, పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్యుల సూచనలు మేరకు వేల మందికి ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు చేపట్టి నిరుపేదలను ఆదుకున్నారు.


హనుమాన్‌నగర్‌లో జీవీ మంజూరుచేసిన నిధులతో నిర్మించిన ట్యాంక్


ఎన్ఎస్‌పీ కాలనీ ఆవరణలో జీవీ హయాంలో నిర్మించిన నూతన డీసీ భవన్‌తోపాటు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల

నగదు అక్రమ రవాణాను నిరోధించాలి

- విస్తృంగా తనిఖీలు నిర్వహించాలి
- ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగం


సమావేశంలో ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగం

నరసరావుపేట, మే 10: ఎన్నికల విధులు అప్రమత్తత నిర్వహించాలని, స్టాటిక్, సర్వే లైన్స్ టీములు మద్యం, నగదు అక్రమ రవాణా నిరోధించే విధంగా తనిఖీలు చేపట్టాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగం ఆదేశించారు. స్థానిక కలెక్టర్‌లో శుక్రవారం ఎన్నికల వ్యయంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని, ద్విచక్ర వాహనాలు కార్లలో కూడా తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో తనిఖీల సందర్భంగా సంబంధిత కండక్టర్, డ్రైవర్ల సీట్లను బ్యాగులను పరిశీలించాలన్నారు. బ్యాంకు యూపీఐలపై దృష్టి పెట్టి అవసరమైన చోట తగు చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్ జిల్లా చెక్ పోస్టుల వద్ద ట్రాన్సిట్ పర్మిట్లను పరిశీలించి వాటి గడువు తేదీని గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల సమయంలో రెండు వైపుల నుంచి వాహనాల తనిఖీలను చేపట్టాలన్నారు. సబ్ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ఉండేలా అందరూ సహకరించాలన్నారు. మద్యం షాపుల్లో రోజువారి స్టాకును పరిశీలించాలన్నారు. అక్రమంగా మద్యం నిల్వ చేయడం, తరలించకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు సుమిత్ కుమార్, జార్జ్ జోసఫ్, గౌతమ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత నీనా నిగం కలెక్టర్ కార్యాలయంలోని మీడియా సెంటర్‌ను పరిశీలించారు

దివ్యాంగ ఓటర్ల కోసం.. 1026 వీల్ చైర్లు

- పంపిణీ చేసిన కలెక్టర్ శివ శంకర్

నరసరావుపేట, మే 10: ఎన్నికల్లో భాగంగా పీడబ్ల్యూడీ (పర్సన్ విత్ డిజైబులిటీ) ఓటర్ల సౌకర్యార్థం జిల్లాలో 1026 వీల్‌చైర్‌లను పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచారు. నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజీలో నియోజకవర్గాల వారీగా వీల్‌చైర్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం పంపిణీ చేశారు. ఏ పోలింగ్ స్టేషన్లో అయితే అవసరం ఉంటుందో అక్కడ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, పీడబ్ల్యూడీ ఓటర్ల నోడల్ అధికారి సునీత, స్వీప్ నోడల్ అధికారి నాగిని, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వీల్‌చైర్ల పంపిణీలో కలెక్టర్ శివ శంకర్ లోతేటి

జగన్ పాలనంతా.. దాడులు.. దౌర్జన్యాలే

- వ్యాపారులకు ఎన్డీఏ అండగా నిలుస్తుంది
- కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట, మే 10: వ్యాపారస్తులతో స్నేహపూరిత పాలన కూటమితోనే సాధ్యం అని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో గురువారం రాత్రి అరవిందబాబు వ్యాపార వర్గాలతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యాపారులు కూటమి అభ్యర్థులకు మద్దతుగా భారీ పాదయాత్ర నిర్వహంచారు. పాదయాత్రలో పాల్గొన్న అరవిందబాబుకు వ్యాపార వర్గాల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. స్వచ్ఛందంగా కూటమి అభ్యర్థులు డాక్టర్ అరవిందబాబు, లావు శ్రీకృష్ణదేవరాయలకు మద్దతుగా వ్యాపారులు ప్రచారం నిర్వహిస్తున్నారు. పచ్చటోపీలు ధరించి కోలాహలంగా ఎన్నికల ప్రచారాన్ని వారు నిర్వహించారు. మల్లమ్మ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన ప్రధాన వీధుల గుండా సాగింది. ప్రతి షాపుకు వెళ్లి అరవిందబాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను షాపుల్లో పంపిణీ చేసి వాటి గురించి వివరించారు. వ్యాపారులు అరవిందబాబును పూలమాలలో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

ఎన్నికల ప్రచారంలో అరవిందబాబు మాట్లాడుతూ చట్టబద్ధమైన, న్యాయపరమైన వ్యాపారాలకు ఎన్డీఏ కూటమి ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పన్నుల మోత, పోలీసుల వేధింపులతో వ్యాపారుల్ని ముప్పు తిప్పలు పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. బోర్డు పన్ను, చెత్త పన్ను పేరుతో వ్యాపారుల్ని వేధించారని తెలిపారు. ఇలాంటి దుర్మార్గ పాలనను మరోసారి గెలిపించుకుంటే వ్యాపారస్తులంతా రోడ్డున పడడం తథ్యమన్నారు. 132 రకాల వృత్తులు, వ్యాపారస్తుల్ని రోడ్డున జగన్‌రెడ్డి పడేశారని మండిపడ్డారు. ప్రజల ఆదాయం పెరగక, కొనుగోలు శక్తి పడిపోయి వ్యాపారాలన్నీ నిర్వీర్యం అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారస్తులకు అండగా, వ్యాపారాలకు స్వర్ణయుగం లాంటి చంద్రబాబు పాలనను మరోసారి తెచ్చుకుందామని చదలవాడ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, రాష్ట్ర గోల్డ్ మర్చంట్ బులియన్ అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ మీరావలి, వనమా శివ, మునిసిపల్ మాజీ కౌన్సిలర్లు గట్టుపల్లి సత్యనారాయణ, కొత్తూరి సుబ్బరాయుడు తదతర వ్యాపార సంఘ నేతలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా వైద్యుల ప్రచారం

కూటమి అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ అరవిందబాబుకు మద్దతుగా పట్టణంలోని డాక్టర్ సెల్ ఆధ్వర్యంలో వైద్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి.. సంక్షేమం జరగాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని, కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ యెనిగండ్ల మధుసూదనరావు, డాక్టర్ బోట్లా రఘుప్రసాద్, డాక్టర్ పువ్వాడ, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ నాగేతు ప్రకాశ్, డాక్టర్ కంకణంపాటి భారతీదేవి, డాక్టర్ వరబాబు తదితర వైద్యులు పాల్గొన్నారు.


సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న డాక్టర్ అరవిందబాబు


స్కూటర్ నడుపుతూ ఎన్నికల ప్రచారంలో డాక్టర్ అరవిందబాబు

ప్రచారంలో కన్నా ముందంజ

- కన్నాకు అడుగడుగునా మహిళల హారతులు
- అన్ని వర్గాల్లో కన్నాకు పెరిగిన ఆదరణ

సత్తెనపల్లి, మే 10: సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ గ్రామంలో ప్రచారానికి వెళ్ళినా మహిళలు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. కన్నాకు అన్ని వర్గాల ప్రజల్లో ఆదరణ పెరిగింది. సీనియర్ రాజకీయ వేత్త అయిన కన్నా ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించి టీడీపీ వర్గీయులను కాకుండా వైసీపీ వర్గాలను కూడా ఆకట్టుకున్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ - 6 పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని కన్నా ఎన్నికల ప్రచారంలో ఇస్తున్న హామీలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పటం, 50 సంవత్సరాలకే పించన్ ఇస్తామని చెప్పటం వంటి ప్రచారం ప్రజలను ఆలోచింప చేస్తున్నాయి. అమరావతి రాజధానిగా కొనసాగాలన్నా, రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను ఆయన ప్రజలకు వివరిస్తూ చైతన్య వంతులను చేస్తున్నారు. కన్నా ప్రచారానికి ఎంతో మంది వైసీపీ నేతలు, కార్యకర్తలు ఆకర్షితులై వైసీపీని వీడి టీడీపీలో చేరారు. దీంతో కన్నా మెజార్టీ దిశగా దూసుకు పోతున్నారు.

గ్రామాల్లో, పట్టణంలో తేడా లేకుండా కన్నా లక్ష్మీనారాయణ ప్రచారం విజయవంతంగా కొనసాగుతుంది. కన్నా చేస్తున్న ఇంటింటి ప్రచారాలకు, రోడ్ షోలకు మహిళలు హారతులు పడుతుండగా యువకులు పూల వర్షం కురిపిస్తూ ఉత్సాహంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కన్నాకు ప్రచారంలో వస్తున్న ప్రజా స్పందన చూస్తుంటే అత్యధిక మెజార్టీతో కన్నా గెలవటం ఖాయమని టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. ఈసారి ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పటం ఖాయమని పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించిన కన్నా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి గ్రామ గ్రామాన టీడీపీ, జనసేన, బీజేపీ పతాకాలతో నాయకులు ఎదురేగి ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలోని ప్రజలకు మేలు జరుగుతుందని కన్నా ప్రచారంలో చెపుతున్నారు. వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇవ్వాల్సిన డబ్బులు కొంత కాంట్రాక్టర్లకు దోచి పెట్టిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రకాలుగా వైఎస్ జగన్ నాశనం చేశారన్నారు. అవినీతి, అరాచక, దుర్మార్గపు ప్రభుత్వాన్ని అంత మొందించాలని పిలుపు నిచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి తనను, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలను గెలిపించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావాలన్నారు. కన్నాను గెలిపించుకుంటాం, రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమిని అధికారంలోకి తెచ్చుకుంటాం అంటూ ఆయా గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ముమ్మరంగా నినాదాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారు.



ఫణిదంలో కన్నాకు హారతులు ఇచ్చి నీరాజనాలు పలికిన మహిళలు



రాముడుపాలెం గ్రామస్థులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జీవీ ఆంజనేయులు



వేల్పూరువాసులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జీవీ, మక్కెన

వైసీపీ అక్రమాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు

నూజెండ్ల, మే 10: వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్యాయాలు, అక్రమాలు, కక్ష సాధింపుతో పాలన సాగిందని, దీంతో రాష్ట్రం అభివృద్ధిలో తీవ్రంగా నష్టపోయిందని బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని గాంధీనగర్, సాయినగర్, తిమ్మాపురం, ముప్పరాజు వారిపాలెం, కొత్తఉప్పలపాడు తదితర గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారానే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతుందని, సూపర్-6 పథకాలు భవిష్యత్‌కు గ్యారెంటీగా మారతాయన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయలు కరువై ప్రజలకు ఉపాధి దొరకటం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి మద్దతు ప్రకటించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా రాముడుపాలెం, తండాలకు చెందిన చెందిన 12 కుటుంబాల వారు జీవీ ఆంజనేయులు సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జున రావు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్, మాజీ ఎంపీపీ బొట్ల అంజయ్య, ముప్పరాజువారిపాలెం సర్పంచ్ నిడమానూరి మాధవి శ్రీనివాస రావు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మక్కెన ఎన్నికల ప్రచారం

వినుకొండ, మే 10: ముందుచూపు కొరవడడంతో జగనన్న కాలనీకి ఇచ్చిన స్థలాల్లో పేదలు ఇళ్లు నిర్మించుకోలేకపోయారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలకు అనువైన స్థలాలు పంపిణీచేసి పక్కా గృహాలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని పెదకంచర్ల కాలనీలో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కాలనీ సమీపంలోని అంబేద్కర్ విగ్రహంతోపాటు జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మక్కెన మాట్లడుతూ కంచర్లలో నాడు టీడీపీ హయాంలో కాలనీ నిర్మాణం చేపట్టారని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదవారికి అండగా ఉంటామని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు జీవీ ఆంజనేయులుతోపాటు ఎంపీ కృష్ణదేవరాయలుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాడిగుంట టీడీపీలో చేరిక

వినుకొండ, మే 10: పట్టణంలోని 5వ వార్డు కౌన్సిలర్ గంధం కోటి బ్రదర్స్ ఆధ్వర్యంలో వినుకొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాడిగుంట ఆదినారాయణ వైసీపీని వీడి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిదంగా బొల్లాపల్లి మండలం నెహ్రూనగర్‌తండా సరికొండపాలెం తండాకు చెందిన సుమారు 15 కుటుంబాలు లీలావతి సమక్షంలో టీడీపీలో చేరారు.

ఎమ్మెల్యే బొల్లా స్వగ్రామం నుంచి చేరికలు

శావల్యాపురం, మే 10: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వగ్రామమైన వేల్పూరు, వయ్యకల్లు గ్రామాలకు చెందిన పలువురు వైసీపీని వీడి శుక్రవారం టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. శావల్యాపురం జడ్పీటీసీ పారా హైమావతి, వేల్పూరు మాజీసర్పంచ్ బొల్లా శివపార్వతి ఆధ్వర్యంలో వేల్పూరుకు చెందిన ముండ్లమూరి అయ్యవారయ్య, ఆయన సతీమణి, గ్రామవలంటీర్ నాగలక్ష్మి, మరో గ్రామ వలంటీర్ పారా హేమంత్‌లు టీడీపీలోకి చేరారు. వినుకొండలోని టీడీపీ కార్యాలయంలో పార్టీలోకి చేరినవారికి మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వయ్యకల్లు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు ఆలూరి భాస్కరరావు, ఎస్సీ కాలనీవాసులు టీడీపీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి కూటమి అభ్యర్థి జీవీ తనయుడు గోనుగుంట్ల హరీష్‌బాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ సీనియర్ నాయకులు యరమాసు కోటేశ్వరరావు, గద్దె వీరమస్తాన్‌రావు, గోనుగుంట్ల వెంకట్రావు, నడింపల్లి శ్రీనుబాబు, ఆలూరి యుగంధర్, ముక్కపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గోనుగుంట్ల లీలావతి ప్రచారం

వినుకొండటౌన్, మే 10: పట్టణంలోని 8వ వార్డులో రానున్న ఎన్నికల నేపథ్యంలో జీవీ ఆంజనేయులు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆయన సతీమణి లీలావతితోపాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సతీమణి పద్మావతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ జీవీ ఆంజనేయులును గెలిపిస్తే చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ఎంతో మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ప్రధానంగా పట్టణంలోని నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని మహిళలు పెద్దసంఖ్యలో తమ కుటుంబాన్ని ఆదరించారని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ద్వారా జీవీ ఆంజనేయులు విజయానికి కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిశంకర శ్రీనివాసరావుతోపాటు, వీవీ సురేష్, బీజేపీ నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు తది తరులు పాల్గొన్నారు.



వయ్యకల్లువాసులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జీవీ కుమారుడు హరీష్



పట్టణంలోని 8వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న గోనుగుంట్ల లీలావతి, మక్కెన పద్మావతి



నరసరావుపేట పట్టణంలో ట్రాన్స్ జెండర్‌లకు ఓటుహక్కుపై అవగాహన కలిగిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి

ట్రాన్స్‌జెండర్లందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

● జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి

నరసరావుపేట రూరల్, మే 10: పల్నాడు జిల్లాలోని ట్రాన్స్‌జెండర్లందరూ బాధ్యతగా ఓటుహక్కును వినియోగించుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని గాంధీపార్కు వద్ద ట్రాన్స్‌జెండర్‌లతో ఓటుహక్కు వినియోగంపై జిల్లా ఎన్నికల అధికారి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి ట్రాన్స్‌జెండర్‌లకు ఓటుహక్కు మనబాధ్యత అంటూ వారికి రక్షాబంధన్‌లు కట్టి వారిలో ఉత్సాహం నింపారు. ఓటు హక్కు ప్రతిఒక్కరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపినిచ్చారు.

ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి కాపర్ తీగలు చోరీ

శావల్యాపురం, మే 10: పొలాల్లో రైతులు అమర్చుకున్న ట్రాన్స్‌ఫార్మర్‌లను పగులగొట్టి వాటిలోని కాపర్ తీగలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన మండలంలోని గుంటుపాలెం, చిన్నకంచెర్ల గ్రామాల్లో శుక్రవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గుంటుపాలెం గ్రామానికి చెందిన పూరేటి శ్రీనివాసరావుకు, చిన్నకంచెర్ల గ్రామానికి చెందిన రాయ సుబ్బారావుకు భాస్కర్‌నగర్ సమీపంలో పొలాలుండగా నీటి అవసరాల నిమిత్తం మోటర్లను ఏర్పాటు చేసుకొని వాటికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను అమర్చుకున్నారు. శుక్రవారం ఉదయం పొలాలకు వెళ్లేసరికి ట్రాన్స్‌ఫార్మర్‌లు పగులగొట్టి ఉండడాన్ని గమనించారు. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌లలోని ఆయిల్‌ను కార్చేసి కాపర్ తీగలు చోరీ చేశారు. రైతులు వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌లను మరలా అమర్చుకోవాలంటే సుమారు రూ.లక్ష వరకు ఖర్చు అవుతుందని బాధితులు వాపోయారు.

మైనార్టీలు బతకాలంటే కూటమి గెలవాలి

● డ్రామాలతో వంచించే జగన్‌రెడ్డిని ఓడిస్తాం ● ముస్తాక్ అహ్మద్



డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు మద్దతు తెలియజేస్తున్న ముస్లిం మైనార్టీ నాయకుడు ముస్తాక్ అహ్మద్ తదితరులు

నరసరావుపేట టౌన్, మే 10: మైనార్టీలు బతకాలంటే కూటమి గెలవాలని, డ్రామాలతో మైనార్టీలను వంచించే జగన్‌రెడ్డిని మూకుమ్మడిగా ఓడిస్తామని ముస్లిం మైనార్టీ నేత ముస్తాక్ అహ్మద్ అన్నారు. శుక్రవారం నరసరావుపేటలో పట్టణంలో టీడీపీ కార్యాలయంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబును కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మరో రెండు రోజులలో ఎన్నికలు జరగబోతున్నాయని, చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలోని మైనార్టీ వర్గమంతా నమ్ముతుందన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మైనార్టీలకు సంక్షేమం లేదని, అభివృద్ధి లేదని, రక్షణ అంతకంటే లేదన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్య లాంటి ఎన్నో పథకాలు అందించారన్నారు. కర్నూలులో ఉర్దూ యూనివర్శిటీ, కడపలో హజ్‌హౌస్ నిర్మించారని, మసీదుల మరమ్మతులకు నిధులు ఇచ్చారన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇవన్నీ రద్దుచేసి మైనార్టీవర్గాన్ని దగా చేశారన్నారు. మైనార్టీలకు చెందిన రూ.6వేల కోట్లు దారి మళ్లించాడన్నారు. చంద్రబాబు నాయుడు వస్తే మైనార్టీల రిజర్వేషన్లు రద్దుచేస్తారంటూ జగన్‌రెడ్డి పిచ్చి డ్రామా మొదలు పెట్టాడన్నారు. నిజానికి ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వాలని తొలిసారిగా ప్రతిపాదించిందే చంద్రబాబునాయుడు అనే విషయాన్ని గుర్తుచేశారు. చట్టబద్ధత లేకుండా రిజర్వేషన్ కల్పించి చేతలు దులుపుకున్నారని, దానికి చట్టబద్ధత లేకపోవడంతో తీసివేయాలని ఆర్.కృష్ణయ్యతో పిటిషన్ వేయించిన మైనార్టీల ద్రోహి జగన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. బీజేపీతో కలిసి వెళ్లడాన్ని ప్రశ్నిస్తున్న జగన్‌రెడ్డి ఐదేళ్ళలో ముస్లింలకు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక కర్నూల్‌లో అబ్దుల్ సలామ్ కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకున్నారని, వైసీపీ నేతల వేధింపులతో మిస్బా ఆత్మహత్య చేసుకుందన్నారు. ఇలాంటి వందలాది ఘటనలు జరిగితే జగన్‌రెడ్డి ఏనాడైనా స్పందించారా? అని ప్రశ్నించారు. నరసరావుపేటలో షేక్ ఇబ్రహీమ్ అనే 72 ఏళ్ళ వ్యక్తిని అధికార పార్టీ నాయకులు కత్తులతో పొడిచి చంపేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ మన్నాన్ షరీఫ్, షేక్ మీరావలి, మదీనా రసూల్, మాబు, కాసీమ్, పీరా తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, వివిధ ప్రతిభావంతులు

రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని వదిలించండి

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు

నరసరావుపేట టౌన్, రొంపిచర్ల, మే 10: రేపు మే 13న జరగబోయే ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని వదిలించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం నరసరావుపేట నియోజకవర్గం మండల కేంద్రం రొంపిచర్ల నుంచి గోగులపాడు, కొనకంచివారిపాలెం, రొంపిచర్ల, తుంగపాడు, అన్నవరం, ఇక్కుర్తి, అల్లూరివారిపాలెం గ్రామాల మీదుగా నరసరావుపేటకు విభిన్నప్రతిభావంతుల బైక్ ర్యాలీ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలుకు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ఈ ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ భూములు కూడా తాకట్టు పెట్టాడని, ప్రజల భూమలు కూడా తాకట్టు పెట్టాలని, భూములు కొల్లగొట్టాలని ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెచ్చారన్నారు. చంద్రబాబునాయుడు, ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండో సంతకం పెట్టి ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేస్తారన్నారు. చంద్రబాబునాయుడు దివ్యాంగులకు పెన్షన్ రూ.6వేలు, అదేవిధంగా రెండు కాళ్లు, చేతులు లేనివారికి రూ.15 వేలు, కిడ్నీ, తలసేమియా వ్యాధులతో బాధపడేవారికి రూ.10వేలు, అవ్వాతాతలకు రూ.4వేలు, వాటితో పాటు ఏప్రిల్, మే, జూన్ నెల కలిపి రూ.7వేలు ఇస్తారన్నారు.

అక్రమ మద్యం కేసులో నిందితునికి రిమాండ్

నరసరావుపేట లీగల్, మే 10: అక్రమ మద్యం కేసులో నిందితుడైన రొంపిచర్లకు చెందిన కల్లి హనిమిరెడ్డికి రిమాండ్ విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ప్రవలిక శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ నేరాల అదుపునకు స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేస్తుండగా రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామం వద్ద నిందితుడు 380 మద్యం సీసాలను కలిగి ఉండగా అదుపులోకి తీసుకున్నారు. మద్యం సీసాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులు జారీచేశారు. కాగా మరో కేసులో స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది ఈ నెల 9వ తేదీ మండలంలోని పాలపాడు గ్రామానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది నిందితులు పట్టణ శివారు లింగంగుంట్ల వద్ద అక్రమ మద్యం కలిగి ఉండగా గమనించి అరెస్టు చేశారు. వారివద్ద నుంచి 150మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులైన పాలపాడు గ్రామానికి చెందిన ఎనుముల ముత్తయ్య, కొండా మహంకాళిరావులను అరెస్టు చేసినట్టు వారు తెలిపారు.

పల్నాడు గడ్డపై టీడీపీకి పూర్వ వైభవం ఖాయం

● డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట రూరల్, మే 10: పల్నాడు గడ్డపై తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం ఖాయమని, అందుకోసం టీడీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని నరసరావుపేట టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. నరసరావుపేట మండలం పమిడిమర్రు గ్రామ వైసీపీ సర్పంచ్ భర్త దాసరి శ్రీనివాసరావు, గ్రామ వైసీపీ కీలక నేతలు దాసరి నాగేశ్వరరావు, దుగ్గి సురేష్, దుగ్గి కోటయ్య, దాసరి శ్రీనివాసరావు, తోట వెంకటేశ్వర్లు, తోట శ్రీను, నాగభైర కోటేశ్వరరావు, రామయ్య, రాంబాబు, గోరంట్ల నాగరాజు, గోరంట్ల వెంకటేశ్వర్లు, గోరంట్ల ఆంజనేయులు, యమలయ్య, దాసరి సాంబయ్య, దొడ్డి పిచ్చేశ్వరరావు సహా పలువురు నాయకులు డాక్టర్ చదలవాడ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేటలో పసుపు జెండా ఎగరేస్తాం, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నరసరావుపేట మండలం పమిడిమర్రులో టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలతో అరవిందబాబు

మహిళల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం: అరవిందబాబు

నరసరావుపేట రూరల్, మే 10: మహిళల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నరసరావుపేట టీడీపీ, జనసేన. బీజేపీ కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. నరసరావుపేట మండలం ఇస్సపాలెంలో ఏర్పాటుచేసిన మహిళల ఆత్మీయ సమావేశంలో డాక్టర్ అమూల్య, డాక్టర్ లావు రాణిరుద్రమదేవితో కలిసి పాల్గొన్నారు. చంద్రబాబు పాలనలో మహిళల్ని తోబుట్టువులుగా చూస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి సొంత చెల్లెళ్లను నడిరోడ్డున పడేయడమే కాకుండా వారిని అవహేళన చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు కల్తీ మద్యం తాగించి రాష్ట్రంలో వేలాదిమంది మహిళల మాంగల్యాలు తెంచుతున్నాడని అన్నారు. ధరలు పెంచి, పన్నులు మోది, చార్జీల వాతలతో మహిళల్ని రోడ్డుపాలు చేశాడన్నారు. చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చి ప్రతి మహిళ సొంత కాళ్లపై నిలబడేలా తోడ్పాటు అందిస్తే.. జగన్ రెడ్డి కేవలం తన జేబులు నింపుకోవడం కోసం మహిళల్ని బిచ్చగాళ్లుగా చూస్తున్నాడన్నారు. ఐదేళ్లలో మహిళల ఆత్మగౌరవానికి ప్రమాదం కలిగే రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉండడం జగన్‌రెడ్డి పాలనకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో దాదాపు 30వేల మహిళల మిస్సింగ్ కేసులు నమోదయ్యాయంటే ఏపీలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు.మహాశక్తి పథకాలతో మహిళల్ని గౌరవించడమే కాకుండా, వారిని ఆర్థికంగా స్థిరపడేలా చేయడమే కూటమి ముఖ్య లక్ష్యమని డాక్టర్ చదలవాడ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీనమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

నరసరావుపేట టౌన్, మే 10: పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం 32వ వార్డుకు చెందిన పేరేచర్ల దీనమ్మ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు విజయాన్ని కాంక్షిస్తూ నిరాహార దీక్ష చేపట్టి శుక్రవారానికి పదిరోజులైంది. గత ఎన్నికలలో ఓడిపోయినా ప్రజల కోసం డాక్టర్ చదలవాడ అరవిందబాబు పడుతున్న శ్రమ, కష్టం కళ్ళారా చూశానని ఆమె అన్నారు. అధికార మదంతో జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎన్నిరకాల ఇబ్బందులకు గురిచేసినా ప్రజల కోసం నిత్యం పనిచేశారని అన్నారు. వారి సమస్యలపై పోరాడరని, ఇలాంటి వ్యక్తిని గెలిపించుకున్నప్పుడే నాలాంటి దళితులకు న్యాయం జరుగుతుందన్నారు, ప్రజలలో ఉంటూ ప్రజల కోసం పనిచేసిన నాయకులే దళితులకు కావాలన్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేరేచర్ల దీనమ్మను పరామర్శించారు. దీక్ష చేస్తున్న పేరేచర్ల దీనమ్మ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీపై చిత్తశుద్ధికి, నాపై చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. మరోరెండు రోజులలో జరిగే ఎన్నికలలో నరసరావుపేట కోటపై పసుపుజెండా ఎగరేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోనని, అందరికీ అండగా ఉంటానన్నారు. మంచిచేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల సింహాద్రియాదవ్, తదితరులు పాల్గొన్నారు.



దీనమ్మను పరామర్శిస్తున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

టీడీపీతోనే నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతి సాధ్యం

రొంపిచర్ల, మే 10: నాయీ బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్, నాయీ బ్రాహ్మణుల హామీలతో కూడిన కరపత్రాలను అందజేశారు. నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో అన్ని సెలూన్ షాపులకు, కుటుంబాలకు కరపత్రాలను అందించామన్నారు. టీడీపీ హయాంలో వీరికి ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. నరసరావుపేట కూటమి అభ్యర్థులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, అరవిందబాబులను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో తుపాకుల కేశవులు, కూరపాటి రఘు రామయ్య, వీరాంజనేయులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సెలూన్లకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితం

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు



నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే 10: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సెలూన్‌లకు రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని, దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25వేలు గౌరవ వేతనం అందిస్తామని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రత్తిపాటితో పాటు లావు రత్తయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సమాజంలో నాయీ బ్రాహ్మణుల పాత్ర చాలా ముఖ్యమైందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కల్యాణ మండపం, కమ్యూనిటీ హాల్ ఇచ్చామని, ఇప్పుడు ఫైఫ్లోర్ కావాంటున్నారు, ఎంపీ లేదా ఎమ్మెల్యే నిధులతో పూర్తిచేస్తామని, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం, ఇళ్లులేని వారికి రెండు సెంట్ల స్థలం కేటాయించి కాలనీ ఏర్పాటు చేస్తామన్నారు. ఇకపై ఆరోగ్యశ్రీతో పనిలేదని, రూ.25లక్షలతో ఆరోగ్య బీమా తీసుకోబోతున్నామని తెలిపారు. చిలకలూరిపేటలో గెలుపు ఖాయమైందన్నారు. ఐదు సంవత్సరాలు కష్టపడి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఒకరు గుంటూరు నుంచి, మరొకరు నెల్లూరు నుంచి వచ్చారని, రేపు ఇక్కడి ప్రజలకు ఏమైనా సమస్యలు వస్తే ఎక్కడికి వెళ్ళి అడగాలని ప్రశ్నించారు. అనంతరం లావు రత్తయ్య మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రత్తిపాటి హయాంలోనే చిలకలూరిపేట బాగా అభివృద్ధి చెందిందన్న ఆయన ఈ ఐదు సంవత్సరాల్లో ఒక్క కొత్తరోడ్డు కూడా వేయలేదన్నారు. ప్రత్తిపాటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఎంతో మందికి సేవ చేస్తున్నారని కొనియాడారు. సైకిల్ గుర్తుపై ఓట్లువేసి ఎంపీగా శ్రీకృష్ణ దేవరాయలను, ఎమ్మెల్యేగా ప్రత్తిపాటిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ప్రత్తిపాటి స్వాతి ప్రచారం

చిలకలూరిపేట అర్బన్, మే 10: జూలై 1వ తేదీన ఇంటింటికి రూ.7వేలు పింఛన్ అందాలంటే టీడీపీ కూటమిని గెలిపించుకోవాలని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమార్తె స్వాతి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 38వ వార్డులో స్థానిక నాయకులతో కలసి తన తండ్రి ప్రత్తిపాటి, ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణ దేవరాయలకు మద్దతుగా డాక్టర్ స్వాతి విస్తృత ప్రచారం నిర్వహించారు. మే 13న సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని స్వాతి కోరారు.



ప్రచారంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు

జగన్ దుర్మార్గాలకు గుణపాఠం చెప్పాలి: వెంకటకుమారి

చిలకలూరిపేట అర్బన్, మే 10: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఐదు సంవత్సరాలుగా చేసిన దుర్మార్గాలు, స్థానికంగా మంత్రి చేసిన అవినీతి, అరాచకాలకు ప్రజలంతా ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులోని శ్రీ మిత్ర అపార్ట్‌మెంట్ వాసులతో ఆమె సమావేశం అయ్యారు. సైకో జగన్‌రెడ్డి వ్యతిరేక పాలనను సాగనంపేందుకు మే 13న జరిగే ఎన్నికల్లో టీడీపీ కూటమికి పట్టం కట్టాలని ఎమ్మెల్యేగా ప్రత్తిపాటిని, ఎంపీగా శ్రీకృష్ణ దేవరాయలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నాదెండ్లలో..

నాదెండ్ల, మే 10: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సొంత చెల్లెళ్ళను కూడా ఏ గతి పట్టించాడో ప్రజలంతా గమనించాలని టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి అన్నారు. మండలంలోని అప్పాపురం గ్రామంలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోసాల పునాదులపై ఎదిగిన వైసీపీకి మహిళలంటే గౌరవం, మర్యాద లేదన్నారు. చెల్లెళ్ళపై వైసీపీ నాయకులతో అనరాని మాటలు అనిపిస్తున్న జగన్ దృష్టిలో మహిళల స్థానం ఏంటో గుర్తించాలన్నారు. ఇలాంటి వ్యక్తుల చేతుల్లో మరోసారి రాష్ట్రాన్ని పెడితే పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న టీడీపీ అభ్యర్థులు ప్రత్తిపాటి పుల్లారావు, లావు శ్రీకృష్ణ దేవరాయలకు ఓట్లు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రత్తి పుల్లారావు కుమార్తె స్వాతి, సతీమణి వెంకట కుమారి, కుమారుడు శరత్

మీడియేటర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నరసరావుపేట లీగల్, మే 10: స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మీడియేటర్లుగా సేవలందించటానికి ఆసక్తి గల అర్హుల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ శుక్రవారం 13వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్ సత్యశ్రీ ఓ ప్రకటన విడుదల చేశారు. బ్యూరోక్రాట్లు, వివిధ రంగాల్లో నిపుణులు, ఏడు సంవత్సరాలు ప్రాక్టీస్ కలిగిన న్యాయ నిపుణులు, విశ్రాంత న్యాయాధికారులు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, టీచర్లు, ఎన్‌జీవోలు, మహిళా సంఘాల ప్రతినిధులు ఈ పోస్టుకు అర్హులని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా బయోడేటాతో పాటు అవసరమైన సెల్ఫ్ అటెస్టెడ్ డాక్యుమెంట్లను జతచేసి రిజిస్టర్ పోస్టులో గాని, భౌతికంగా గాని స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థలో అందజేయాలని ఆమె కోరారు. బయోడేటా ఫాం స్థాని న్యాయవాద సంఘ కార్యాలయంలో, మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాల్లో ఉన్నాయని తెలిపారు. కాగా ఈ అంశానికి సంబంధించి ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు కోర్టు ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు, సదస్సులో స్థానిక న్యాయాధికారులు పాల్గొని మీడియేషన్ గురించి వివరిస్తారని ఆమె తెలిపారు.



ఈపూరు మండలం చేరుకున్న సాయుధ బలగాలు

ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోండి

● సీఐ సుధాకర్‌బాబు

ఈపూరు, మే 10: ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ బాబు అన్నారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈపూరు మండలానికి కేటాయించిన సాయుధ బలగాలకు గ్రామీణ ప్రాంతాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1100 మంది సాయుధ బలగాలు, పోలీసు సిబ్బందిని కేటాయించారన్నారు. పోలింగ్ బూత్‌ల పరిధిలో వందకు పైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ రోజున పోలింగ్‌బూత్‌లకు 100మీటర్ల దూరంలో ఉన్న గృహాలు, చావిళ్ల వద్ద ఎవరిని ఉండనీయరాదన్నారు. ఏ ఇతర కారణంతోనైనా ఆశ్రయం ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎస్‌కే మహమ్మద్ ఫిరోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు

రొంపిచర్ల, మే 10: మండలంలోని గ్రామాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రత్యేక బృందాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. వివిధ రహదారుల్లో శుక్రవారం కెమెరాలతో నిఘా నిర్వహించారు. అక్రమంగా మద్యం, నగదు రవాణాపై దృష్టి సారించారు. సమాచారం ఇస్తే వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.